PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 263 | విజయవాడ, బుధవారం 26 ఏప్రిల్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 26 April 2023 | Rs

పర్మినెంట్ చేయాల్సిందే

- రాష్ట్ర వ్యాప్తంగా కదం తొక్కిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు
- ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి
- 28న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం

• లోపలి పేజీలో..•

ప్రకాశ్ సింగ్ బాదల్ కన్నుమూత

5

- రాష్ట్రపతి ముర్ము ప్రభృతుల సంతాపం

మొహాలీ : పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్ సీనియర్ నాయకులు ప్రకాశ్ సింగ్ బాదల్ మంగళవారం రాత్రి కన్నుమూసారు. ఆయన వయస్సు 95 ఏళ్లు. కొన్ని రోజులు నుంచి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 8:30 గంటలకు బాదల్ తుది శ్వాస విడిచారు.

తాగునీటి పథకాలకు

నిధులు కటకట

సిపిడబ్ల్యు స్కీమ్స్‌కు రూ.1100 కోట్ల బకాయి

- ఇటీవల రూ.88 కోట్లు విడుదల
- కలెక్టర్ చొరవతో ఉద్ధానం స్కీం నిర్వహణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల కోసం నిర్వహిస్తున్న సమగ్ర రక్షిత తాగునీటి పథకాల(సిపిడబ్ల్యు)కు నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పథకాలనూ నిర్వహించలేక కాంట్రాక్టర్లు చేతులు ఎత్తేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో తమకు సంబంధం లేదని జెడ్‌పి సిఇఓలూ పట్టించుకోవడం లేదు. ఉద్ధానం నీటి పథకంలో నిర్వహణ, సిబ్బందికి వేతనాలకు సంబంధించి రూ.70 కోట్లకుపైగా బకాయిలు ఉన్నాయి. జీతాలు ఇవ్వక ఇటీవల సిబ్బంది విధులను బహిష్కరించారు. కలెక్టర్ జోక్యం చేసుకుని నిధులు ఇవ్వడంతో ప్రస్తుతం కొనసాగుతోంది. అన్ని పథకాలకూ ఎక్కడికక్కడ బకాయిలు పెరిగిపోవడంతో ఇటీవల రూ.88 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. సిపిడబ్ల్యు పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ రూ.1100 కోట్ల బకాయి ఉంది.

రాష్ట్రంలో శుద్ధమైన తాగునీటిని అందించేందుకు సిపిడబ్ల్యుఎస్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 567 పథకాలు నడుస్తున్నాయి. వీటి ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. వీటిల్లో ఉద్ధానం, సత్యసాయి అనంతపురం, సత్యసాయి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, అనంతపురం శ్రీరామిరెడ్డి, జెసి నాగిరెడ్డి ప్రాజెక్టు అనంతపురం, దర్శి, కనిగిరి ప్రాజెక్టులు ప్రధానంగా ఉన్నాయి. వీటిల్లో అనంతపురం సత్యసాయి 600 గ్రామాలకు, గోదావరి జిల్లాల సత్యసాయి 300 గ్రామాలకు, శ్రీరామిరెడ్డి 1000 గ్రామాలకు, దర్శి, కనిగిరి ప్రాజెక్టులు 200 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నాయి. వీటిల్లో ఉద్ధానం ప్రత్యేకించి కిడ్నీవ్యాధిగ్రస్తుల ఉపశమనం కోసము, కొత్తవారు ఆ వ్యాధి బారిన పడకుండా ఉండటం కోసం ఉపయోగపడుతోంది. ఇవి కాకుండా చిన్నాచితక ప్రాజెక్టులు రెండు గ్రామాల నుండి పది గ్రామాల వరకూ నీటిని అందిస్తున్నాయి. వీటికి ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన బకాయిలు ప్రస్తుతం రూ.1100 కోట్లకు చేరుకున్నాయి. ఇవి కూడా గత ఐదారు సంవత్సరాలుగా పెరుగుతూ వస్తున్న బకాయిలని తెలిసింది. వీటిల్లో విద్యుత్ బకాయిలే రూ.800 కోట్లు, ఉద్యోగులు కార్మికుల జీతాల కోసం రూ.200 కోట్లు, మోటార్ల నిర్వహణ కోసం రూ.100 కోట్లు బాకీలున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వాల్సి ఉన్నా వేరే పథకాలకు మళ్లించేశారు. బకాయిలు చెల్లించాలని అధికారులు ఇటీవల ప్రభుత్వానికి నివేదించగా తాత్కాలికంగా జీతాల చెల్లింపుల కోసం రూ.88 కోట్లు విడుదల చేశారు. ఇవి ఏ మూలకూ సరిపోవు. అయితే ముఖ్యమైన ఐదు ప్రాజెక్టులకు ఒక్కో ప్రాజెక్టుకు కనీసం రూ.50 కోట్లపైనే బకాయి ఉందని తెలిసింది. అత్యవసరంగా రూ.200 కోట్లన్నా విడుదల చేస్తేగానీ వాటిని నిర్వహించడం సాధ్యంకాని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు వాటిని నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు కూడా వచ్చిన వారు వచ్చినట్లు వెళ్లిపోతున్నారు. నిధులు ఇవ్వనప్పుడు సొంత డబ్బులతో నడపడం కష్టమని చెప్పేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఇది పెద్ద సమస్యగా మారింది.

కాంప్రహెన్సివ్ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్స్(సిపిడబ్ల్యు), మల్టీ విలేజ్ పథకాల ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ (ఓఅండ్ఎం) జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ సిఇఓలు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో బకాయిలు పెరిగిపోవడం, నిర్వహించలేకపోవడంతో వారు చేతులెత్తేశారు. దీంతో తప్పనిసరిగా ఆర్‌డబ్ల్యుఎస్ నిర్వహిస్తోంది.

ఆర్థికశాఖ మంత్రి సమీక్ష

తాగునీటి పథకాలకు సంబంధించి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదలశాఖ అధికారులతో రెండు రోజుల క్రితం సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్‌కు సంబంధించిన బిల్లులపై ఎక్కువ కోర్టు కేసులు ఉండటంతో వాటి వివరాలను పరిశీలించారు. పెండింగ్ బిల్లులు, వేసవి యాక్షన్ ప్లాను తదితర అంశాలపై చర్చించారు.

కర్నూలుకు ఎపిఇఆర్‌సి కార్యాలయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఎపిఇఆర్‌సి) ప్రధాన కార్యాలయాన్ని కర్నూలుకు మార్చారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. ఇప్పటి వరకూ ఎపిఇఆర్‌సి ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మే 3న రాస్తారోకోకు రైతు సంఘాల మద్దతు

2

జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్న రెజ్లర్లు వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్ తదితరులకు ధైర్యం చెప్పున్న బృందా కరత్

రెజ్లర్ల ఆందోళనకు వెల్లువెత్తిన మద్దతు

- బృందా కరత్, మాజీ సిఎం భూపేంద్ర సింగ్ హుడా తదితరులు సంఘీభావం
- ఆరోపణలు తీవ్రమైనవి : సుప్రీం కోర్టు
- పిటిషన్‌పై ఢిల్లీ పోలీసులకు నోటీసులు
- రేపు దేశవ్యాప్త నిరసనకు ఐదు సంఘాల పిలుపు

న్యూఢిల్లీ : లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఎస్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు వెల్లువలా మద్దతు లభిస్తున్నది. మేఘాలయా మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్ హుడా, సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపి బృందాకరత్, ఏఐకెఎస్ నేత హన్నన్ మొల్లా, రాజ్యసభ ఎంపి, డీవైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు ఎఎ రహీం, కిసాన్ నేత రాకేష్ టికాయిత్, రెజ్లర్ గీతా పొగాట్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా, కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ తదితరులు మద్దతు తెలిపారు.

మీ స్పందనేంటి? : ఢిల్లీ పోలీసులను ప్రశ్నించిన సుప్రీం

మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆరోపణలు చాలా తీవ్రమైనవేనని పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలంటూ ఢిల్లీ పోలీసులకు నోటీసు జారీ చేసింది. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, అందుకు ఆదేశాలివ్వాలని కోరుతూ మహిళా భారత అగ్రశ్రేణి రెజ్లర్లు ఏడుగురు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు రెజ్లర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. 'వీరు మహిళా రెజ్లర్లు. మైనర్‌తో సహా ఏడుగురున్నారు. కమిటీ నివేదిక ఉంది. దానిని బహిర్గతం చేయలేదు. ఎంపీపై ఎఫ్ఐఆర్ కూడా నమోదుచేయలేదు' అని తెలిపారు. దీనికి సిజెఐ డివై చంద్రచూడ్ స్పందించారు. కేసు మిగతా 5లో

మోడీ విజన్‌తో ఏకీభవిస్తున్నా

- ఆయన పాలసీలను నేనెప్పుడూ వ్యతిరేకించలేదు
- టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

"2047 నాటికి భారతదేశాన్ని రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చవచ్చు. ప్రధాని మోడీ కూడా అదే కోణంలో ఆలోచిస్తున్నారు. అందుకే ఆయనతో ఏకీభవిస్తున్నా, మోడీతో ప్రత్యేక హోదా విషయంలోనే విబేధించాను. ప్రపంచమంతా తిరిగి మోడీ భారత్‌ను బ్రాండ్ చేస్తున్నారు. నెట్‌వర్కింగ్ ద్వారా దేశానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చారు. ఆయన విజన్‌తో ఏకీభవిస్తున్నా" అని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు మోడీని పొగడ్తలతో ముంచెత్తారు. మంగళవారం న్యూఢిల్లీలో జరుగుతున్న ఓ ఛానెల్ చర్చావేదికలో చంద్రబాబునాయుడు ఉండవల్లి నుండి ఆన్‌లైన్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ 2047తో భారీ ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని తెలిపారు. ఉత్తమ ప్రభుత్వ పాలసీలతో 25 ఏళ్లలో పేదరికం లేని సమాజం వస్తుందని, డిజిటల్ కరెన్సీ ద్వారా రాజకీయ అవినీతికి చెక్ పెట్టొచ్చని వివరించారు. 2050 నాటికి జనాభా నిష్పత్తి ప్రయోజనం ఉంటుందని, దేశంలో 40 శాతం మంది 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో యువత ఎక్కువగా ఉందని, అదే పెద్ద ఆస్తి అని అన్నారు. టెక్నాలజీ పరంగా అత్యంత కీలకస్థితిలో ఉన్నామని, నాలెడ్జి ఎకానమీ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుందని పేర్కొన్నారు. దేశంలో రూ.500 ఆపై నోట్లను రద్దు చేయాలని సూచించారు. డిజిటల్ చెల్లింపుల విషయంలో ఇతర దేశాల కంటే ముందున్నామని పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దు ద్వారా ఎన్నికల్లో అవినీతిని అరికట్టొచ్చని వివరించారు. దేశంలో 30 శాతం మధ్య తరగతి కుటుంబాలు ఉన్నాయని, 2047 నాటికి ప్రతి భారతీయుడిని మధ్య తరగతి వ్యక్తిగా మార్చవచ్చని తెలిపారు. సంక్షేమం కోసం సంపద సృష్టి అవసరమని, స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా పేదరికం తగ్గుతుందని తెలిపారు. జీరో బేస్డ్ నేచురల్ ఫార్మింగ్ ప్రవేశపెట్టాలని, నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మంచి ఆర్థిక విధానాల ద్వారా దేశం అమెరికా. చైనాను దాటి పోతుందని వివరించారు.

సచివాలయ సిబ్బంది బదిలీలకు గ్రీన్ సిగ్నల్

మే 15 నాటికి ప్రక్రియ పూర్తి • రెండేళ్ల సర్వీస్ తప్పనిసరి !

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బదిలీల ప్రక్రియను ప్రారంభించి వెంటనే చేపట్టాలని సిఎంఒ నుంచి సంబంధిత అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ఉన్నతాధికారులు ప్రాథమిక కసరత్తును మంగళవారం ప్రారంభించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బదిలీల ప్రక్రియను మే 15 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు విధి విధానాలు రూపొందిస్తున్నారు. బదిలీలు పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా మూడు వెబ్‌పోర్టల్ ద్వారా మూడు ఆప్షన్లను అధికారులు తెరమీదకు తేనున్నట్లు సమాచారం. బదిలీలు కావాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా వెబ్‌పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. బదిలీలకు మొదటి ప్రాధాన్యతగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ తరచూ ఆస్పత్రులు సందర్శిస్తున్నవారు కాగా, రెండో ప్రాధాన్యతగా పరస్పర బదిలీలు (మ్యూచువల్) కోరుతున్నవారు ఇందులో ముఖ్యంగా భార్యాభర్తలు

చెరొక ప్రాంతంలో పనిచేస్తున్న వారై ఉండాలి. ఇద్దరు కూడా ఒకే జిల్లా పరిధిలో పనిచేస్తుండాలనే నిబంధన కింద బదిలీలు చేపట్టనున్నట్లు తెలిసింది. మూడో ఆప్షన్ కింద సాధారణ బదిలీలను ఖాళీలను బట్టి చేపట్టేందుకు వీలుగా ఆప్షన్లను వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు సమాచారం.

అంతర్ జిల్లాల బదిలీల ప్రక్రియ కూడా మే నెలలో చేపట్టే బదిలీల్లో ఉంటుందా? లేక ఆయా బదిలీలకు కూడా ప్రభుత్వం పచ్చజెండా ఊపుతుందా? లేదా అనే అంశంపై ప్రభుత్వ వర్గాల నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాల్సి వస్తే భార్యాభర్తలు ఒకచోట ఉండేందుకు వీలుగా ప్రక్రియను చేపట్టవచ్చని తెలుస్తోంది. బదిలీల్లో మొదటి విడతలో ప్రొబేషన్ డిక్లేర్ అయిన ఉద్యోగులకు మాత్రమే స్థానం ఉంటుందా? లేక తాజాగా ఇటీవల ప్రొబేషన్ డిక్లేర్ అయిన ఉద్యోగులను కూడా బదిలీల జాబితాలో చేరుస్తారా? లేదా అనే అంశంపై మరికొంత స్పష్టత రావాల్సి ఉంది. రెండేళ్లు పూర్తి చేసుకున్న వారికి బదిలీలు ఉండొచ్చని తెలుస్తోంది. బదిలీల అంశంపై గ్రామ, వార్డు సచివాలయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్‌కు ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి, రాష్ట్ర సహ అధ్యక్షులు సిహెచ్ పురుషోత్తమనాయుడు, గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి జానిపాషా మంగళవారం వినతిపత్రం సమర్పించారు.

అధ్యక్ష పదవికి బైడెన్ మళ్లీ పోటీ

వాషింగ్టన్ : ఆర్థిక మాంద్యం, డాలర్ ఆధిపత్యం బలహీనపడుతుండడంతో అంతర్జాతీయంగా అమెరికా పలుకుబడి సన్నగిల్లుతున్న స్థితిలో ఆ దేశానికి రెండవ సారి సారథ్యం వహించాలని ఎనభై ఒక్క ఏళ్ల జో బైడెన్ తహతహలాడుతున్నారు. వచ్చే ఏడాది నవంబరులో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ తరపున తాను తిరిగి పోటీ చేస్తున్నట్లు ఆయన మంగళవారం లాంఛనంగా ప్రకటించారు. ఈ మేరకు ఓ వీడియోను తన ట్విట్టర్ ఖాతాలో బైడెన్ పోస్టు చేశారు. పనిలోపనిగా ఎన్నికల ప్రచారాన్ని కూడా ఈ వీడియోతోనే ఆయన ప్రారంభించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు తనను మరోసారి ఎన్నుకోవాలని, దేశానికి సేవ చేసేందుకు మరింత గడువు ఇవ్వాలని అమెరికన్లను ఆయన కోరారు. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కూడా వచ్చే ఎన్నికల్లో ఉపాధ్యక్షపదవికి తిరిగి పోటీచేయనున్నారు.

నేడు ఇంటర్ ఫలితాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు ఇంటర్మీడియట్ విద్యామండలి సెక్రటరీ ఎంవి శేషగిరిబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సర ఫలితాలతో పాటు ఒకేషనల్ కోర్సుల ఫలితాలను కూడా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేస్తారని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు విజయవాడ బందర్ రోడ్‌లోని లెమన్‌ట్రీ ప్రీమియర్‌లో విడుదల చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలను మార్చి నెలలో నిర్వహించిన సంగతి తెలిసిందే.

ఈ ఫలితాలను http://examresults.ap.nic.inలో గాని, www.bie.ap.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చున్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత

- హోం మంత్రి తానేటి వనిత
- ఆచార్య నాగార్జున వర్సిటీలో పలువురికి ఉగాది పురస్కారాలు

• లోపలి పేజీలో..•

అతి ముఖ్యమైన పథకాలే...

గవర్నరుకు నివేదికపై సర్కారు నిర్ణయం

అన్ని శాఖలకు జిఎడి తాజా సర్క్యులర్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రతినెలా గవర్నరుకు సమర్పించాల్సిన నివేదికలో అతి ముఖ్యమైన పథకాల వివరణివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలను ఆదేశించింది. రాష్ట్ర పాలనకు సంబంధించి దాదాపు 15 అంశాలపై వివరాలు ఇవ్వాలని గవర్నర్ పేషీ నుంచి సర్క్యులర్ వచ్చిన సంగతి తెలిసిందే. ప్రతినెలా 3వ తేదీ నాటికి ఈ వివరాలు ఇవ్వాలని గవర్నర్ పేషీ హుకుం జారీ చేయగా, శాఖల నుంచి ప్రతినెలా 24వ తేదీకి వివరాలు అందజేయాలంటూ అన్ని శాఖలకు సాధారణ పరిపాలన శాఖ ఏప్రిల్ 2న సర్క్యులర్‌ను పంపింది. అయితే ఈ నెల ఇప్పటివరకు చాలా శాఖల నుంచి వివరాలు రాలేదని సమాచారం.

ఇదే సమయంలో తాజాగా సాధారణ పరిపాల శాఖ నుంచి అన్ని శాఖలకు వెళ్లిన మరో సర్క్యులర్‌లో ఆయా శాఖలకు సంబంధించి అతి ముఖ్యమైన వివరాలు సమర్పించాలంటూ పేర్కొన్నారు. గవర్నర్ పేషీ నుంచి 15 రంగాల వివరాలతోపాటు, ఆర్థిక పరమైన మరికొన్ని అంశాలు కూడా కావాలని కోరగా, ప్రభుత్వం మాత్రం కొన్ని అంశాలపైనే స్పందిస్తున్నట్లు తెలిసింది. 'మీ శాఖల్లో అమలు చేస్తున్న వాటిలో అతి ముఖ్యమైన కార్యక్రమాల వివరాలు గుర్తించి ఇవ్వండి' అంటూ జిఎడి సర్క్యులర్‌లో పేర్కొంది. అలాగే ఇంకా అనేక శాఖలు స్పందించడం లేదని కూడా ఆ లేఖలో పేర్కొనడం గమనార్హం.

గిరిజన హక్కులు, చట్టాల రక్షణకు

అల్లూరి స్ఫూర్తితో పోరాటం

- మోడీ సర్కార్ విధానాలతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం
- రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి తలవంచి చప్పట్లు కొడుతున్న వైసిపి, టిడిపి, జనసేన
- ప్రచారభేరి సభలో బివి రాఘవులు

ప్రచార భేరి సభా వేదికపై విల్లు ఎక్కుపెట్టిన బివి.రాఘవులు, జెవి.సత్యనారాయణ మూర్తి

ప్రజాశక్తి- అరకులోయ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

గిరిజన హక్కులు, చట్టాల పరిరక్షణకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాడాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 14 నుంచి ఏజెన్సీలో ముమ్మర ప్రచారం నిర్వహించిన సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం అరకులోయలో బహిరంగ సభ జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, బిజెపిని గద్దె దించితేనే ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగాన్ని ఏ విధంగా ధ్వంసం చేస్తున్నారో, మానవ హక్కులు ఎలా హరించబడుతున్నాయో, గిరిజనులకు ఏ విధంగా అన్యాయం చేస్తున్నారో వివరించారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి కత్తులు నూరుకుంటున్నా కేంద్రంలో మాత్రం బిజెపికి తలవంచి చప్పట్లు కొడుతున్నాయని విమర్శించారు. జనసేనదీ ఇదే పరిస్థితి అని తెలిపారు. ఆయా పార్టీలు బిజెపి పంచాన ఉంటాయో? ప్రజల పక్షాన ఉంటాయో? తేల్చుకోవాలన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఎవరు పోరాడినా వారితో కలిసి పని చేస్తామని, మోడీ పల్లకి మోసిన వారిపై పోరాడి పాతిపెడతామని ఉద్ఘాటించారు. గిరిజన ఉత్పత్తులకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించకపోవడం దారుణమన్నారు. జిఒ నెంబర్ 3ని రద్దు చేసినా బిజెపి, వైసిపి, టిడిపి కోర్టులో కనీసం పిటిషన్లు కూడా వేయలేదని తెలిపారు. అటువంటి మిగతా 2లో

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సిఎస్ జవహర్‌రెడ్డికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, పిడుగుపాటుకు వేర్వేరుచోట్ల ఏడుగురు రైతులు మరణించారని, ఆయా రైతు కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం తక్షణమే ఇవ్వాలని టిడిపి అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి చంద్రబాబు మంగళవారం లేఖ రాశారు. మార్చిలో కురిసిన వర్షాలకు రెండు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో చేతికొచ్చే పంట నేలపాలైందని లేఖలో పేర్కొన్నారు. కృష్ణా, గుంటూరు, గోదావరి డెల్టా ప్రాంతాల్లో భారీగా వరిపంట దెబ్బతిందని, కళ్లాల్లో ఆరబెట్టిన వేలాది టన్నుల ధాన్యం తడిచిపోయిందని, మొక్కజొన్న రైతులు కూడా తీవ్రస్థాయిలో నష్టపోయారని చంద్రబాబు తెలిపారు. ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో భారీగా మిరపపంట దెబ్బతిందని, కోతలు పూర్తికాక, ఈదురుగాలుల ధాటికి మిరప రాలిపోయిందని, దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, రబీ ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని లేఖలో సిఎస్‌ను చంద్రబాబు కోరారు. వరి, మొక్కజొన్నకు ఎకరాకు రూ.20 వేలు, మిర్చి, అరటి, మామిడికి రూ.50 వేలు చొప్పున పరిహారం అందించాలన్నారు.

నాయీ బ్రాహ్మణులకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తాం : సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులు గౌరవంగా బతికేలా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే అన్ని దేవాలయ పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పించారని, రానున్న రోజుల్లో చట్టసభలకు కూడా పంపుతారని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో నాయీ బ్రాహ్మణ కృతజ్ఞత సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో జరిగిందంతా నీచ రాజకీయమేనన్నారు. టిడిపి ప్రచార ఆర్భాటాలలో పడిపోకుండా వాస్తవాలేంటో నాయీ బ్రాహ్మణులు తెలుసుకోవాలన్నారు. లోకేష్ సభ్యతలేని భాషను వాడుతున్నారని విమర్శించారు. సమావేశంలో డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జోగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ప్రజలకు రీసర్వే ఫలాలు

- కీలకభూమిక పోషించాలని జెసిలకు అజయ్‌కల్లాం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూముల రీసర్వే ఫలాలు ప్రజలకు చేర్చడంలో జాయింట్ కలెక్టర్లు కీలక భూమిక పోషించాల్సి ఉందని సిఎం సలహాదారు అజయ్‌కల్లాం తెలిపారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో మంగళవారం నూతనంగా జాయింట్ కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన ఐఎఎస్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం (భూ సర్వే పునశ్చరణ సదస్సు) నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కల్లాం మాట్లాడుతూ.. అధికారులు ప్రజాసేవతో ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకోగలుగుతారన్నారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతర సమన్వయం, ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరమన్నారు. సిసిఎల్ఎ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రణాళికా బద్ధంగా భూముల రీసర్వేను చేపట్టాలన్నారు. అత్యధిక సంఖ్యలో గ్రామ సర్వేయర్లను నియామించి వారికి 82 రకాల రీసర్వే శిక్షణ ఇవ్వడం ద్వారా శాఖను మరింత పటిష్టపరుచుకోవాలని భూ పరిపాలన, సర్వే సెటిల్‌మెంట్ కమిషనరు సిద్ధార్థజైన్ పేర్కొన్నారు. ఆర్ఒఆర్ చట్టం, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల గురించి అదనపు సిసిఎల్ఎ ఎమ్‌డి ఇంతియాజ్ వివరించారు. పంచాయతీరాజ్ కమిషనరు సూర్యకుమారి, సర్వేశాఖ అదనపు సంచాలకులు రోణంకి గోపాలకృష్ణ స్వమిత్ర కార్యక్రమం గురించి వివరించారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు కార్స్, రోవర్స్ అంశాలను వివరించారు. సర్వే ఐటి కార్యక్రమాల గురించి పిడి సిఎంఆర్ఒ రచన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అకాడమీ వైస్ ప్రిన్సిపల్ సిహెచ్‌ఎన్ విఎస్ కుమార్, కాకినాడ ఆర్‌డిడి కెజియాకుమారి, కేంద్ర కార్యాలయం డిడి ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాలి

- ప్రచారభేరి బహిరంగ సభల్లో సిపిఎం, సిపిఐ నాయకుల పిలుపు

అనంతపురం ప్రచారభేరి బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి- యంత్రాంగం

బిజెపి వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చీలిక తేవాలని చూస్తోన్న, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వంత పాడుతున్నాయని విమర్శించారు. బిజెపిని, ఆ పార్టీకి మద్దతిచ్చే పార్టీలను ఓడించాల్సిన అవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచారభేరిలో భాగంగా మంగళవారం పలు జిల్లాల్లో బహిరంగ సభలు జరిగాయి. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్న మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతంలో పండిన అటవీ సంపదపై గిరిజనులకే హక్కు ఉంటుందన్నారు. 1/70 చట్టం, జిఒ నెంబర్ 3కు తూట్లు పొడుస్తూ అడవులను కూడా అదానీకి ధారాదత్తం చేయడానికి బిజెపి ప్రభుత్వం పన్నాగం పన్నుతోందని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పండిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించలేకపోవడం శోచనీయమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంభిస్తోన్న దుశ్చర్యలను రాష్ట్రంలో అధికారంలోని అధికార వైసిపిగానీ, ప్రతిపక్ష టిడిపిగానీ, జనసేనగానీ ఖండించడం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ ప్రసంగించారు. సిపిఎం నాయకులు కోలక అవినాష్, సిపిఐ నాయకులు తోట జీవన్ అధ్యక్షత వహించారు. అనంతపురంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న ఈ తొమ్మిదేళ్లలో దేశాన్ని అన్ని విధాలుగా అధోగతి పాలుజేసిందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. మతతత్వ విధానాలను అమలు చేస్తూ ప్రజల మధ్య చీలక తీసుకొస్తోందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలపై పెద్ద ఎత్తున భారాలు వేస్తోందన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేసిందని తెలిపారు. సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు రామిరెడ్డి, శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబుళు, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీశ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామానాయుడు, శివారెడ్డి మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలు దేశ సమైక్యతకు ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టడడం దారుణమన్నారు. సిపిఎం, సిపిఐ పట్టణ కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, మురళి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూరులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ బిజెపి, మోడీ నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనా, రాజకీయ పార్టీలపైనా ఉందన్నారు.

రూ.10 ఇచ్చి రూ.100 వసూలు

సంక్షేమం ముసుగులో జగన్ దోపిడీ : చంద్రబాబు

రోడ్ షోలో పాల్గొన్న చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి పాలనలో సంక్షేమ పథకాల ముసుగులో ప్రజలను దోపిడీ చేస్తున్నారని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోపించారు. రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా అమరావతిలో మంగళవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభకు టిడిపి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైకుంఠపురం నుంచి ర్యాలీగా అమరావతి చేరుకున్న చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. అనంతరం జైల్‌సింగ్ నగర్‌లో బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. వైసిపి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెబుతూనే, మరోవైపు వివిధ రూపాల్లో పన్నుల భారం మోపుతోందని విమర్శించారు. పెట్రోలు, డీజిల్ ధరలు దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఉన్నాయన్నారు. వీటివల్ల నిత్యావసర వస్తువులు ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. జగన్ పాలనలో ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలు, నాలుగుసార్లు ఆర్‌టిసి ఛార్జీలు పెరిగాయని గుర్తు చేశారు. వీటితోపాటు ఇంటి పన్ను, వివిధ రకాల పన్నులు పెంచారని, చెత్త పన్ను విధించారని తెలిపారు. రూ.పది ఇచ్చి వంద రూపాయలు వసూలు చేసే పరిపాలన మీకు అవసరమా? అని ప్రజలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల కన్నా మరింత మెరుగైన పథకాలను తాను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. టిడిపి అధికారంలోకొస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని విష ప్రచారం చేస్తున్నారని, దీనిని నమ్మవద్దని అన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఆధ్వర్యంలో కృష్ణా తీరంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసిపి నాయకులు తిన్నదంతా కక్కిస్తానన్నారు. ఎమ్మెల్యే శంకర్రావు కష్ణా నదిలో అడ్డగోలుగా రోడ్లు నిర్మించినా ఎవరూ పట్టించుకోలేదని విమర్శించారు. దళితులకు గత ప్రభుత్వాలు అమలు చేసిన 28 పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందని విమర్శించారు. ఎర్రగొండపాలెంలో మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో తనపై జరిగిన దాడి ప్రభుత్వ దాడిగా అభివర్ణించారు. టిడిపి నాయకులు కన్నా లక్ష్మీనారాయణ, కొమ్మాలపాటి శ్రీధర్ జివి.ఆంజనేయులు, పత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని హిందూజా కంపెనీకి దోచిపెట్టడం తగదు

- హిందూజా కంపెనీ పిటిషన్లను తిరస్కరించాలి: సిపిఎం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాలకు విరుద్ధంగా రూ.1,234 కోట్ల ప్రజాధనాన్ని హిందూజా కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టడంతో పాటు మరో రూ.1,600 కోట్లను చెల్లించేందుకు రంగం సిద్ధం చేసిందని, ప్రజలపై భారాలు పడకుండా ఈ అక్రమ చెల్లింపులను నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ దోపిడీని నియంత్రించేందుకు హిందూజా కంపెనీ వేసిన పిటిషన్లను విద్యుత్ నియంత్రణ మండలి తిరస్కరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యుత్ నియంత్రణ మండలికి సిపిఎం తరపున ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మంగళవారం లేఖ రాశారు. అదనపు చెల్లింపులు చేయాల్సిన అవసరం లేదని ఇఆర్‌సి స్పష్టమైన ఆదేశాలిచ్చినా హిందూజా పునసమీక్ష కోరుతూ పిటిషన్ వేసిందని తెలిపారు. ప్రభుత్వం న్యాయ సలహాల పేరుతో ఇఆర్‌సి ఆదేశాలకు భిన్నంగా హిందూజా కంపెనీకి అదనపు చెల్లింపులు చేయాలని పవర్ కో-ఆర్డినేషన్ కమిటీకి సలహా ఇవ్వడం తగదన్నారు. హిందూజా కంపెనీకి అడ్డగోలుగా దోచిపెట్టడానికి ఇలాంటి నిర్ణయం తీసుకుందన్నారు. టారిఫ్, స్లాబ్‌లు మార్చడంతోపాటు ట్రూఅప్ ఛార్జీల పేరుతో ఇప్పటికే వేలకోట్ల రూపాయలను ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు మళ్లీ హిందూజా సంస్థకు చెల్లింపులు చేస్తే ఆ భారం కూడా ప్రజలపై పడుతుందన్నారు. ఈ ప్రక్రియతో భవిష్యత్తులో మరిన్ని ప్రైవేటు కంపెనీలు అదనపు చెల్లింపులను కోరే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. హిందూజా సంస్థ రివ్యూ పిటిషన్‌పై మే 4న జరిగే బహిరంగ విచారణలో అంతా వ్యతిరేకించాలని కోరారు. విద్యుత్ నియంత్రణ మండలి ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.

పోలవరం, పురుషోత్తపట్నం, పట్టిసీమ

- పర్యావరణ కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పోలవరం, పురుషోత్తపట్నం, పట్టిసీమ ప్రాజెక్టులతో పర్యావరణానికి కలిగిన నష్టానికి సంబంధించిన పరిహారం చెల్లింపు కేసు విచారణను సర్వోన్నత న్యాయస్థానం మే నెలకు వాయిదా వేసింది. ఈ మూడు ప్రాజెక్టులతో పర్యావరణానికి కలిగిన నష్టానికి పరిహారం చెల్లించాలంటూ జమ్ముల చౌదరయ్య, పెంటపాటి పుల్లారావు, వట్టి వసంతకుమార్ తదితరులు ఎన్‌జిటిని ఆశ్రయించారు. ఎన్‌జిటి అన్ని ప్రాజెక్టులకూ కలిపి రూ.241 కోట్ల పరిహారం విధిస్తూ 2021లో తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను గతేడాది అక్టోబరు 17న విచారించిన సుప్రీం కోర్టు పోలవరం పరిహారం అంశాన్ని పక్కనపెట్టి సంయుక్త నిపుణుల కమిటీ సూచించిన విధంగా పురుషోత్తపట్నం ప్రాజెక్టుకు రూ.2.48 కోట్లు, పట్టిసీమ ప్రాజెక్టుకు రూ.1.90 కోట్లు మొత్తంగా రూ.4.38 కోట్లు పరిహారం విధించింది. ఆ పరిహారం చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయడంతో రెండు వారాల్లోనే పరిహారం చెల్లించాలంటూ ఈ ఏడాది ఫిబ్రవరి 28న సుప్రీం కోర్టు మరోసారి ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ అరవింద్ కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరిహారం చెల్లించినట్లు ధర్మాసనానికి తెలియజేశారు.

సకాలంలో జీతాలు, పెన్షన్లు

- యువగళంలో నారా లోకేష్ హామీ

మహిళా కూలీలతో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందజేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర మంగళవారం మంత్రాలయం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఆదోని మండలం పెద్ద తుంబళం క్రాస్ విడిది కేంద్రం నుంచి యాత్ర ప్రారంభమైంది. మంత్రాలయం నియోజకవర్గం గవిగట్టు, బాపులదొడ్డి క్రాస్, పేకలబెట్ట క్రాస్ మీదుగా కోసిగి వరకు కొనసాగింది. కోసిగి యల్లమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. సిఎం జగన్‌కు పరిపాలన తెలియదని, రబీలో ఎంత ధాన్యం కొంటారో ఇప్పటికీ చెప్పలేదన్నారు. ఆర్‌టిసి, విద్యుత్ ఛార్జీలు, పన్నులు భారీగా పెంచేశారని తెలిపాఉ. బిసిలకు తగ్గించిన 10 శాతం రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా యువత భవిష్యత్‌ను దెబ్బతీశారని విమర్శించారు. మద్యపాన నిషేధం ఊసే లేకుండా చేశారని అన్నారు. దళితులపై దాడి చేసేందుకు వైసిపి నాయకులకు జగన్ లైసెన్స్ ఇచ్చారని ఆరోపించారు. బాబాయ్‌ను చంపిన కేసులో జగన్ కుటుంబం మొత్తం ఇరుక్కుందని, అబ్బాయిలు ఎప్పుడు అరెస్ట్ అవుతారో అని ప్రజల్లో చర్చ సాగుతోందన్నారు. ఈ సమావేశంలో మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, మంత్రాలయం టిడిపి ఇన్‌ఛార్జి పి. తిక్కారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అవినాష్ రెడ్డి 'బెయిల్' పై విచారణ వాయిదా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో/పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 26కు వాయిదా పడింది. ఈ కేసులో వైఎస్ అవినాష్‌రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఈ నెల 18న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని అవినాష్‌రెడ్డి తరఫు న్యాయవాదులు మంగళవారం ఉదయం హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఒకవేళ సిబిఐ అరెస్టు చేసినట్లు అయితే పిటిషన్‌పై విచారణ జరిపినప్పటికీ ప్రయోజనం ఉండదని వారు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల ప్రతి ఇంకా అందలేదని ఈ సందర్భంగా న్యాయమూర్తికి తెలిపారు. దీనిపై హైకోర్టు ధర్మాసనం స్పందిస్తూ.. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రతి లేకుండా విచారణ ఎలా కొనసాగిస్తామని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల సారాంశం మేరకే తదుపరి విచారణ ఉంటుందని స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు బుధవారం వింటామని చెప్పి వాయిదా వేసింది.

కేసులో ఇరికించే కుట్ర

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య గురించి ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డి పలు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి పులివెందులకు వచ్చిన ఆయన సిఎం క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..వివేకా హత్యకేసులో నన్ను ఇరికించే కుట్ర జరుగుతోందని తెలిపారు. తనకు, తన తండ్రికి ఎలాంటి సంబంధం లేదని,హత్య జరిగిన రోజున తన తండ్రి ఫోన్ చేస్తేనే అక్కడికి వెళ్ళానని చెప్పారు. ఫోన్ రావడం 15 నిమిషాలు ఆలస్యం అయి ఉంటే తన మీద నిందలు పడేవి కావన్నారు. మొదట సునీత ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో తన ప్రస్తావన లేదని, లెటర్ దాయడంలో కూడా తమ కుటుంబానికి సంబంధం లేదన్నారు. ఇప్పుడు సునీత పూర్తిగా మాట మారుస్తుందని ఆరోపించారు.

వైఎస్ షర్మిలకు బెయిల్ మంజూరు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైలులో ఉన్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిలకు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంగళవారం మంజూరు చేసింది. రూ.30వేల పూచీకత్తుతో పాటు ఇద్దరి జామీను సమర్పించాలని, విదేశాలకు వెళ్తే కోర్టు అనుమతి తీసుకోవాలని న్యాయస్థానం షరతు విధించింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో షర్మిల జైలు నుంచి విడుదలయ్యారు.

అల్లూరి స్ఫూర్తితో పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

వారికి మళ్లీ అధికారమిస్తే ఆదివాసీలకు భవిష్యత్తులో మనుగడ ఉండదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడం దారుణమని తెలిపారు. దేశంలో కేవలం హిందువులే ఉండాలని బిజెపి భావిస్తోందని, ఇది అత్యంత దుర్మార్గమైన ఆలోచనని ఆందోళన వ్యక్తం చేశారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్నా జగన్ మౌనం దాలుస్తున్నారని విమర్శించారు. గిరిజన ప్రాంతంలోని భూములను అదానీ వంటి బడాబాబులకు కట్టబెట్టే ప్రయత్నం జోరుగా సాగుతోందన్నారు. అందుకోసమే గిరిజన హక్కులు, చట్టాలను తీసేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గిరిజనుల భూముల్లో డ్యాములు కట్టి కరెంటు ఉత్పత్తి చేస్తే అదానీకి లాభం తప్ప గిరిజనులకు కాదని అన్నారు. మోడీ అండతో అదానీ ఆస్తులు ఎలా పెరిగాయో వివరించారు. జగన్ ప్రభుత్వం నేడు అడవులు, ఓడరేవులు, విమానాశ్రయాలను అదానీకి కట్టబెడుతోందన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మన్యంలోని బాక్సైట్, చైనా క్లే, ఇతర ఖనిజ సంపదలను దోచుకుపోవడానికే వారికి కార్పొరేట్లకు కావాల్సిన చోట హైవే రోడ్లు వేస్తున్నారన్నారు. మారుమూల గ్రామాలకు నేటికీ రోడ్లు లేవని తెలిపారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానంతో ఎంత నష్టం జరగనుందో వివరించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ, అనంతగిరి జెడ్‌పిటిసి సభ్యులు డి.గంగరాజు పాల్గొన్నారు.

వాకపల్లి గ్రామాన్ని సందర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు

వాకపల్లి కేసులో కోర్టు తీర్పుపై చర్యలేవీ ?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు
- బాధిత మహిళలకు పరామర్శ

ప్రజాశక్తి పాడేరు, జి.మాడుగుల (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం వాకపల్లి మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసుల అత్యాచారం కేసులో కోర్టు తీర్పు వెలువడినా తదుపరి చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాకపల్లి గ్రామాన్ని సోమవారం సాయంత్రం ఆయన సందర్శించి బాధిత మహిళలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ..16 ఏళ్ల తర్వాత వాకపల్లి కేసులో వచ్చిన తీర్పుపై 26 రోజులు దాటినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం అన్యాయమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసుల్లోగానీ, మహిళలపై జరిగిన అత్యాచార కేసుల్లోగానీ కేసు నమోదైన 21 రోజుల్లోనే స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం.. వాకపల్లి అత్యాచార ఘటనపై కోర్టు తీర్పు ఇచ్చినా ఎలాంటి చర్యలూ తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం విచారకరమని అన్నారు. 'వాకపల్లి' కేసును దర్యాప్తు చేసేందుకు నాటి ప్రభుత్వం నియమించిన విచారణ అధికారులు శివానందరెడ్డి, ఆనందరావు కేసు దర్యాప్తు సక్రమంగా చేయలేదని, సాక్ష్యాలను రూపుమాపారని కోర్టు స్పష్టం చేసినా వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా ప్రభుత్వం మౌనందాల్చడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వాకపల్లి కేసులో ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, బాధిత మహిళలకు నష్టపరిహారం చెల్లించాలని, ఈ కేసు విచారణ సక్రమంగా నిర్వర్తించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాకపల్లి బాధితులను పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, నాయకులు కిల్లో సురేంద్ర, బోనంగి చిన్నయ్య పడాల్, పాలికి లక్కు, సాగిన ధర్మన్న పడాల్ ఉన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మే 3న రాస్తారోకోకు మద్దతు

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మే 3న జరిగే రాస్తారోకోలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపునిచ్చింది. విజయవాడలో మే 3న జరిగే రాస్తారోకోలను జయప్రదం చేయాలనే విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. 32 మంది తెలుగు ప్రజల బలిదానంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం చాలా దారుణమన్నారు. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ కార్మికవర్గం 803 రోజులుగా పోరాటం సాగిస్తున్నారని తెలిపారు. ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మే మూడో తేదీన జిల్లాల్లో జరిగే రాస్తారోకోను జయప్రదం చేయాలని కోరారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఛైర్మన్ సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ 2022 వరకు ప్రతి ఏటా రూ.950 కోట్ల లాభాన్ని అర్జించిందని, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వానికి రూ.50 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.15,000 కోట్లు పన్నుల రూపంలో చెల్లించిందని తెలిపారు. ఇంకా నిర్మాణం కాని కడప స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కావాలని అడుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. రాష్ట్రానికి మణిహారంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. తక్షణమే విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ప్రక్రియను ఆపాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం 26 వేల ఎకరాల భూమిని 16,500 మంది రైతులు ఇచ్చారన్నారు. అందులో నిర్వాసితులకు ఇప్పటికీ 8,600 మందికి ఉద్యోగాలు ఇవ్వలేదని తెలిపారు. ఈ సమావేశంలో జాగృతి రైతు సంఘం అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, ఎఐకెఎఫ్ అధ్యక్షులు మర్రెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, చెరుకు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండపునేని ఉమా వరప్రసాద్, వివిధ రైతు సంఘాల నాయకులు పి జమలయ్య, బి ఆజాద్, జొన్న శివశంకర్, గుంటక రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూడాన్‌లో చిక్కుకున్నవారిని రప్పించేందుకు చర్యలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంతర్యుద్ధం కారణంగా సూడాన్‌లో చిక్కుకున్న తెలుగు వారిని రక్షించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు అన్ని రకాల చర్యలూ చేపట్టాలన్నారు. స్వదేశానికి రాగానే వారిని స్వస్థలాలకు పంపించేందుకు కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉక్రెయిన్ సంక్షోభం సమయంలో వ్యవహరించిన మాదిరిగానే వీరికి విమాన టిక్కెట్లు, ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎయిర్‌పోర్టులో వారిని రిసీవ్ చేసుకుని అక్కడ నుంచి స్వస్థాలకు చేరుకునే వరకు కూడా వారికి అండగా నిలవాలన్నారు. సూడాన్‌లో ఇప్పటి వరకు 56 మంది తెలుగు వారు ఉన్నట్లు తెలుస్తోందని సిఎంకు అధికారులు వివరించారు.

పోర్టు గేటు వద్ద నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలు

మేజర్ పోర్టుల ప్రయివేటీకరణపై నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

మేజర్ పోర్టుల ప్రయివేటీకరణ ఆపాలని, షరతులు లేని, పెన్షన్‌తో కూడిన నూతన వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని విశాఖ పోర్టులోని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పోర్ట్ ఎఒబి వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. 2020-21 కొత్త బోనస్ ఫార్ములా రూపొందించి వెంటనే బకాయిలు చెల్లించాలని, 2004 తర్వాత చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని, పూల్ కళాసీ, క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పోర్టు స్టేడియం, కల్యాణ మండపాలు, జిజె హాస్పిటల్, బిల్డింగులు, పోర్టు భూముల ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ విధానాలను షిప్పింగ్ మంత్రిత్వ శాఖ విడనాడి కార్మికులకు వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి బిసిహెచ్.మసేన్, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి బికె.శర్మ, సిఐటియు పోర్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, డిఎల్‌బి యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మణరావు, సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు, ఐఎన్‌టియుసి పోర్టు విభాగం అధ్యక్షులు జి.చందు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష సిబ్బందికి తక్షణమే జీతాలు చెల్లించాలి

ప్రాజెక్టు డైరెక్టరుకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. రెండు రోజుల్లో జీతాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కస్తూరిభా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి 23 శాతం వేతనాల పెంపుదల ఏప్రిల్ నెల నుంచి అమలు చేస్తామని చెప్పారని, ఎంటిఎస్ అమలుకు ప్రయత్నించాలని తాము కోరినట్లు లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

104 ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

104 ఉద్యోగుల రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ 104 ఎంప్లాయీస్ ఎంప్లాయిస్ యూనియన్ పేర్కొంది. ఈ మేరకు మంగళవారం యూనియన్ ఒక ప్రకటన విడుదల చేసింది. యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులుగా వీఆర్ ఫణికుమార్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రాంబాబు, కోశాధికారిగా డి రాజు, వర్కింగ్ ప్రెసిడెంటుగా కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ సుబ్రమణ్యం, బి లోకేశ్వరావు, కె వెంకటరావు, వైస్ ప్రెసిడెంటుగా రామారావు, అప్పలరాజు, త్రిమూర్తులు, డి సందీప్‌కుమార్, కృష్ణదాసు, సెక్రటరీలుగా శ్రీను, బిబిరెడ్డి, ఎస్‌కె షేక్ సల్మాన్‌ఖాన్, ఓం ప్రకాష్, శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా లక్ష్మణరావు, అనిల్, అమరేంద్రతోపాటు 26 జిల్లాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. మహిళా సబ్ కమిటీ కన్వీనరుగా కె రాధిక, కో కన్వీనరుగా భువనేశ్వరి, కమిటీ సభ్యులుగా వి నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత

- హోం మంత్రి తానేటి వనిత
- ఆచార్య నాగార్జున వర్సిటీలో పలువురికి ఉగాది పురస్కారాలు

ఉగాది పురస్కార గ్రహీతలతో మంత్రి తానేటి వనిత, లక్ష్మీపార్వతి, విసి తదితరులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత తెలిపారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డైకమెన్ ఆడిటోరియంలో తెలుగు, సంస్కృత అకాడమి ఆధ్వర్యాన మంగళవారం ఉగాది పురస్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, శాస్త్ర సాంకేతిక రంగంలో పి.గోపీకృష్ణ, వైద్య రంగంలో డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే, లలిత కళల రంగంలో పసుమర్తి పావని, జానపద నాటక రంగంలో కురటి సత్యం నాయుడు, వ్యవసాయ రంగంలో వి గోపీచంద్, సేవా రంగంలో మాదిరెడ్డి కొండారెడ్డి, చిత్రకళలో ఆర్ సుభాష్‌బాబులకు పురస్కారాలను మంత్రి తానేటి వనిత, వర్సిటీ వైస్ ఛాన్సలర్ పి రాజశేఖర్ అందజేశారు. సభలో మంత్రి వనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు, సంస్కృత అకాడమికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పేదలకు మరింత అందుబాటులోకి తెచ్చేందుకు ఆరోగ్యశ్రీ పథకంలో పలు మార్పులు చేశామన్నారు. ఆధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న సమయంలో, అకాడమి కూడా శాస్త్ర సాంకేతికంగా ముందుకెళ్లాలని అభిలాషించారు. అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి, అకాడమి సంచాలకులు వి.రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సైన్స్‌పై అవగాహన కార్యక్రమాలు అకాడమి తరఫున నిర్వహిస్తామని తెలిపారు. అకాడమి విభజన తర్వాత పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించి, పోటీ పరీక్షలు, టెట్, బి.ఎడ్. డిగ్రీ విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను సకాలంలో ముద్రించి విడుదల చేస్తోందని అన్నారు. త్వరలోనే ఈ పుస్తకాలను ఆన్‌లైన్‌లో విక్రయించడం ద్వారా మారుమూల ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయడంలో ఉద్యోగులదే కీలకపాత్ర

- గృహ నిర్మాణశాఖ ఎమ్‌డి లక్ష్మీశా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు కింద లబ్ధిదారులతో నిర్మాణాలు పూర్తి చేయించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టరు లక్ష్మీశా పేర్కొన్నారు. విజయవాడలోని గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీశా మాట్లాడుతూ.. లబ్ధిదారులు తమ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్‌డి సూచించారు.

డాక్యుమెంట్లకు యూజర్ ఛార్జీల పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఛార్జీల్లో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ్ ఆదేశాలు జారీ చేశారు. ఏదేని డాక్యుమెంటుకు యూజర్ ఛార్జీలను పెంచింది. గిఫ్ట్ డీడ్‌లు, సేల్ డీడ్‌లు, పవర్ ఆఫ్ అటార్నీలు, వీలునామా, రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి డాక్యుమెంట్‌కూ ఇకపై రూ.500 ఛార్జీలు వసూలు చేయనున్నారు. లక్షలోపు ఆస్తికి ఇకపై స్టాంపు ఫీజు కింద రూ.50 వసూలు చేయనున్నారు. లక్ష దాటిన ఇంటిపై రూ.100 వసూలు చేయనున్నారు. ప్రతి ఇసి ధ్రువీకరణకు రూ.100 యూజర్ ఛార్జీ వసూలు చేయనున్నారు.

దస్తగిరి భద్రతపై సిబిఐ ఆరా

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సిబిఐ అధికారులు మూడు రోజుల నుంచి కడప జిల్లా పులివెందులలో పలు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. వివేకా హత్య కేసులో అప్రూవల్‌గా మారిన దస్తగిరి నివాసానికి సిబిఐ అధికారులు మంగళవారం కూడా చేరుకొని సమాచారాన్ని సేకరించారు. ఆయన భద్రతపై ఆరా తీశారు. ఏమైనా సమస్యలుంటే తమకు తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని దస్తగిరికి సిబిఐ అధికారులు తెలిపారు. ఏ చిన్న అనుమానం వచ్చినా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి దిగువ పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / కో-ఆబ్లిగెంట్స్** వారిని నోటీసులో తెలిపిన దిగువ పేర్కొనబడిన రుణబకాయి మొత్తములను మరియు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

1.ఋణగ్రహీతలు/తనఖాదారులు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు: (1) మెస్సర్స్ ప్రసన్న లక్ష్మీ మెడికల్ ఏజెన్సీస్, తరపున యజమాని శ్రీ పి.నరేష్, చిరునామా: డోర్ నెం.3-12, పంచాయతీ ఆఫీస్ దగ్గర, రెడ్డిపాలెం గ్రామము (శివారెడ్డిపాలెం), గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, గుంటూరు జిల్లా-522509, ఎ.పి. **(2) మల్లెల పంపాపతి (మరణించినారు) తరపున చట్టపరమైన వారసులు శ్రీమతి యమ్.లక్ష్మి, భర్త: పంపాపతి, (3) శ్రీమతి రాసంశెట్టి కల్పన, తండ్రి: లేటు యమ్.పంపాపతి, (4) శ్రీమతి గరికపాటి శ్రీవాణి, తండ్రి: లేటు యమ్.పంపాపతి మరియు (5) శ్రీమతి శశిరేఖ పి, భర్త: నరేష్ పి మరియు తండ్రి: లేటు యమ్.పంపాపతి** మీలో నెం.(2), (3) మరియు (4) చిరునామా: డోర్ నెం.39-5-447, పాత డోర్ నెం. 8-12-10, అయ్యప్పస్వామి గుడి దగ్గర, 9వ లైను, నెహ్రూనగర్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటీ-522001, ఎ.పి. మరియు నెం. **(5) చిరునామా:** డోర్ నెం.3-12, పంచాయతీ ఆఫీస్ దగ్గర, రెడ్డిపాలెం గ్రామము (శివారెడ్డిపాలెం), గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, గుంటూరు జిల్లా-522509, ఎ.పి.
బ్రాంచి పేరు: గుంటూరు-అమరావతి రోడ్డు బ్రాంచి. డిమాండ్ నోటీసు తేదీ: 23-11-2022.
బకాయిమొత్తం: రూ.23,90,098.98/- (అక్షరాల ఇరవైమూడు లక్షల తొంభై వేల తొంభై ఎనిమిది రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) క్రింద విధంగా ఉంది.

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి	వడ్డీరేట (నెలవారీ చక్ర వడ్డీ)	తేది వరకు వడ్డీ గణించబడింది	తేది నుండి కలపవలసిన వడ్డీ
OD A/C NO. 2797000600000401	రూ.21,21,546.98	12.46%	31-10-2022	01-11-2022
PSTL A/C NO. 2797001800002201	రూ.2,68,552.00	10.08%	31-10-2022	01-11-2022
మొత్తం బకాయి	రూ.23,90,098.98			

స్వాధీనం తీసుకున్న తేది: 24 ఏప్రిల్ 2023
స్వాధీనం తేదీనాటికి బకాయిమొత్తం: రూ.25,76,782.98/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్భైఆరు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) క్రింద విధంగా ఉంది.

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి	తేది నుండి వడ్డీ
OD A/C NO. 2797000600000401	రూ.22,96,018.98	01-04-2023
PSTL A/C NO. 2797001800002201	రూ.2,80,764.00	01-04-2023
మొత్తం	రూ.25,76,782.98	

మరియు వ్యయాలు.
<u>స్థిరాస్తి యొక్క వివరణ:</u> ఆంధ్రప్రదేశ్, గుంటూరు సిటీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, నెహ్రూనగర్, 9వ లైను, అయ్యప్పస్వామి గుడి దగ్గర, డి.నెం.213/ఎ, అసెస్‌మెంట్ నెం.17088/2019, పాత డోర్ నెం.8-12-10, కొత్త డోర్ నెం.39-5-447 నందు **శ్రీ మల్లెల పంపాపతికి చెందిన** 83 చ॥గ॥ (ఐటమ్ నెం.1: 47 చ॥గ॥ + ఐటమ్ నెం.2: 36 చ॥గ॥ = మొత్తం 83 చ॥గ॥) విస్తీర్ణముగ ల స్థలము మరియు అందులో నిర్మించిన రెసిడెన్షియల్ ఎసి షీట్ రూఫ్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. **ఐటమ్ నెం.1 స్థలము 47 చ॥గ॥లకు హద్దులు: తూర్పు:** మల్లెల పంపాపతి యొక్క ఆస్తి 27.3 అ॥; **దక్షిణం:** చేపూరి అంబిక యొక్క స్థలము 15.6 అ॥; **పడమర:** సక్కుర్తి జయలక్ష్మి యొక్క మిగిలిన స్థలము 27.3 అ॥; **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు 15.6 అ॥. **ఐటమ్ నెం.2 స్థలము 36 చ॥గ॥లకు హద్దులు: తూర్పు:** మునిసిపల్ బజారు 29.6 అ॥; **దక్షిణం:** సక్కుర్తి రామయ్య యొక్క మిగిలిన స్థలము 17.4 అ॥; **పడమర:** సక్కుర్తి రామయ్య యొక్క మిగిలిన స్థలము 27.3 అ॥; **ఉత్తరం:** 30 అ॥ వెడల్పుగల బజారు 5.8 అ॥.

2.ఋణగ్రహీతలు/తనఖాదారులు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు: (1) మెస్సర్స్ జెఆర్ఆర్ ట్రేడర్స్ తరపున పార్టనర్స్: ఎ) శ్రీ యార్లగడ్డ జయరామారావు మరియు బి) శ్రీమతి యార్లగడ్డ నిరీక్షణ, చిరునామా: ప్లాట్ నెం.9-53/3, యాదవుల బజారు, ప్రసాదంపాడు, విజయవాడ-521108. **(2) శ్రీ యార్లగడ్డ జయరామారావు, తండ్రి: శ్రీ వెంకట ప్రసాద్ మరియు (3) శ్రీమతి యార్లగడ్డ నిరీక్షణ, భర్త: శ్రీ యార్లగడ్డ జయరామారావు,** నెం.(2) మరియు (3) చిరునామా: నెం.3-222, అన్నెవారి స్ట్రీట్, కానూరు, విజయవాడ-520007.
బ్రాంచి పేరు: విజయవాడ-భవానీపురం బ్రాంచి. డిమాండ్ నోటీసు తేదీ: 26-12-2022.
బకాయిమొత్తం: PSOD Loan A/c No.8137000600002501 క్రింద రూ.2,01,75,829.29/- (అక్షరాల రెండు కోట్ల ఒక లక్ష డెబ్బైఐదు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) ప్లస్ 01.12.2022 తేదీనుండి వడ్డీ.
స్వాధీనం తీసుకున్న తేది: 24 ఏప్రిల్ 2023
స్వాధీనం తేదీనాటికి బకాయిమొత్తం: PSOD Loan A/c No.8137000600002501 క్రింద రూ.2,11,75,522.29/- (అక్షరాల రెండు కోట్ల పదకొండు లక్షల డెబ్భై ఐదు వేల ఐదు వందల ఇరవై రెండు రూపాయలు మరియు ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) ప్లస్ 01.04.2023 తేదీనుండి వడ్డీ.
<u>స్థిరాస్తి యొక్క వివరణ:</u> **ఐటమ్ నెం.1:** గుంటూరు, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామము & గ్రామపంచాయతీ, వర్మికంపోస్ట్ షెడ్స్ దగ్గర, అసిస్ట్ నెం.22-71, డి.నెం.8-831, డి.నెం.389/F, 390/A & రివైజ్డ్ ఆర్‌యస్ నెం.389/E నందు **శ్రీ జయ రామారావు యార్లగడ్డకి చెందిన** 0.55 సెంట్లు లేదా 2662 చ॥గ॥ల విస్తీర్ణములోని పౌల్ట్రీ షెడ్స్ ఇండస్ట్రియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** డొంక; **దక్షిణం:** గాలి బోసు యొక్క ఆస్తి; **పడమర:** పొలిమేర డొంక మరియు **ఉత్తరం:** తమ్మా లక్ష్మణ రెడ్డి యొక్క ఆస్తి.
ఐటమ్ నెం.2: గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, అగ్రహారం, 1వ లైను, ప్రస్తుత వార్డు నెం.26, ఇందిరాగాంధీ స్టాట్యూ లైన్, డోర్ నెం.26-19-36, టి.యస్.నెం.5, బ్లాక్ నెం.1, వార్డు నెం.21 (కొత్తది) & 17 (పాతది) నందు **శ్రీమతి నిరీక్షణ యార్లగడ్డకి చెందిన** 92 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ ఇంటి ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** వాగు; **దక్షిణం:** దేవరశెట్టి కృష్ణమూర్తి యొక్క ఆస్తి; **పడమర:** మునిసిపాలిటీ రోడ్డు మరియు **ఉత్తరం:** షేక్ హమ్మిద్ యొక్క ఆస్తి.

3.ఋణగ్రహీతలు/తనఖాదారులు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు: 1) M/s. శ్రీ రాధాకృష్ణ ఏజెన్సీస్, తరపున యజమాని: ఎ.హైమావతి, 2) శ్రీ అద్దేపల్లి రాధాకృష్ణ మనోహర్, తండ్రి: Aubsrkya గుప్త, వ.నెం.(1) & (2) వ్యాపారాన్ని కలిగిఉన్న కమ్యూనికేషన్ చిరునామా: డోర్ నెం. 25/312-6, జగన్నాధపురం, మచిలీపట్నం-521001. **3) శ్రీ సుధాకర్‌రావు టి., తండ్రి: జాగా రావు,** చిరునామా: డోర్ నెం.25/312-6, జగన్నాధపురం, మచిలీపట్నం-521001.
బ్రాంచి పేరు: విజయవాడ మెయిన్ బ్రాంచి. డిమాండ్ నోటీసు తేదీ: 30.12.2022.
బకాయిమొత్తం: రూ.10,16,931.22/- (అక్షరాల పది లక్షల పదహారు వేల తొమ్మిది వందల ముప్పై ఒకటి రూపాయలు మరియు ఇరవైరెండు పైసలు మాత్రమే) క్రింద విధంగా ఉంది.

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి	వడ్డీరేట (నెలవారీ చక్ర వడ్డీ)	తేది వరకు వడ్డీ గణించబడింది	తేది నుండి కలపవలసిన వడ్డీ
PSOD A/C NO. 7917000600199701	రూ.8,47,245.22	12.7%	30.11.2022	01-12-2022
PSTL A/C NO. 7917001800036901	రూ.1,69,686.00	10.32%	30.11.2022	01-12-2022
TOTAL	రూ.10,16,931.22			

స్వాధీనం తీసుకున్న తేది: 25 ఏప్రిల్ 2023
స్వాధీనం తేదీనాటికి బకాయిమొత్తం: రూ.10,34,190.22/- (అక్షరాల పది లక్షల ముప్పై నాలుగు వేల నూట తొంభై రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) క్రింద విధంగా ఉంది.

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి	తేది నుండి కలపవలసిన వడ్డీ
PSOD A/C NO. 7917000600199701	రూ.8,58,257.22	01-04-2023
PSTL A/C NO. 7917001800036901	రూ.1,75,933.00	01-04-2023
TOTAL	రూ.10,34,190.22	

మరియు వ్యయాలు.
<u>స్థిరాస్తి యొక్క వివరణ:</u> ఎపి, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, జక్కంపూడి (గ్రామము), [illegible]

కాని ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, [illegible] **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** [illegible]

ప్రదేశం : గుంటూరు / విజయవాడ
తేది : 24-04-2023 / 25-04-2023
సం/- ఛీఫ్ మేనేజర్/అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

పర్మినెంట్ చేయాల్సిందే

- రాష్ట్ర వ్యాప్తంగా కదం తొక్కిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు
- ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి
- 28న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం : ఎపి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు

కాకినాడ ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

తమను పర్మినెంట్ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కదంతొక్కారు. కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహించారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి, సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. కాకినాడలో ధర్నా చౌక్ వద్ద ధర్నాలో ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను గద్దెనెక్కాక విస్మరించారన్నారు. వీటి అమలుకు పోరాడుతుంటే ప్రభుత్వం అణచివేత ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శించారు. రెగ్యులర్, సిపిఎస్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, కంటింజెంట్, టైమ్ స్కేల్, రోజువారీ వేతన జీవులు, ఉపాధ్యాయులు, కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 28న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, సిహెచ్ రాజకుమార్ మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ ధర్నాకు సిపిఎం, సిపిఐ మద్దతు తెలిపాయి. తిరుపతి కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పాల్గొని మద్దతు తెలిపారు. ఉద్యోగులకు 12వ పిఆర్‌సిని తక్షణం నియమించాలని డిమాండ్ చేశారు. విజయనగరం, ఏలూరు, భీమవరం, గుంటూరు, పల్నాడు, కడప, నంద్యాల, ఒంగోలు, విశాఖ, అనకాపల్లి కలెక్టరేట్ల వద్ద, కర్నూలు, మచిలీపట్నంలో కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద, శ్రీకాకుళంలో రెవెన్యూ అతిథి గృహం వద్ద కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి 400013 సంప్రదించాల్సిన నం. (022) 66069383.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.
ఏదైతే టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహేత(లు)/సహ-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా [illegible] ప్రకారం దిగువన ఇవ్వడమైనది. సదరు నోటీసుల కాపీలు రిజిస్టర్డ్ పోస్ట్ ఎ.డి. ద్వారా పంపించడం జరిగింది మరియు దిగువసంతకందారుడుతో అందుబాటులో ఉంటుంది మరియు సదరు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు), కాబట్టి వారి కోరిక మేరకు, సాధారణ కార్యాలయ వేళలో దిగువ సంతకందారుడి నుండి సంబంధిత కాపీని పొందవచ్చు.
పైదానికి అనుసందానంగా, ఇక్కడ నోటీసు ఇవ్వడమేమనగా, మరొక సారి, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లోను అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతపూర్వాకాలు చదువుతూ, చెల్లింపులు మరియు/లేదా తెలుసుకున్న తేది నుండి దిగువ కాలమ్ (డి) లో పేర్కొన్న సంబంధిత తేది నుండి దిగువ వివరించిన వడ్డీతో కలుపుకొని సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ గుర్తించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/లు తేది నుండి 60 రోజులలోగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించవలెను, ఒకవేళ, సదరు లోన్ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లు రాసి ఇచ్చినవారు(లు) ద్వారా అమలు జరిగినట్లయితే. లోను తిరిగిచెల్లించుటకు బకాయిల కొరకు సెక్యూరిటీగా ఉంచబడింది, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు) చే టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ సెక్యూర్డ్ ఆస్తు(లు) తాకట్టుపెట్టబడింది.

క్ర. సం.	లోన్ అకౌంట్ నం.	దరఖాస్తుదారులు (లు)/ చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు)	దిగువ తేదీ ప్రకారం ఉన్న మొత్తం బకాయిలు (రూ.)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేది
2.	TCHHF0803000100086845, TCHHF0803000100086855 & TCHHL0803000100086893	శ్రీ.కోట కిరణ్ కుమార్ (రుణగ్రహీత), శ్రీమతి. కె. వనిత (సహ రుణగ్రహీత)	17.04.2023 నాటికి రూ.60,43,066/- (అరవై లక్షల నలభై మూడు వేల అరవై ఆరు రూపాయలు మాత్రమే)	17.04.2023 & 09.04.2023

స్థిరాస్తి షెడ్యూల్-1: కృష్ణాజిల్లా, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, భవానీపురం, ఊర్మిళ సుబ్బారావు నగర్ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సైట్ యొక్క విస్తీర్ణం 72.0 చ.గ.లు. లేదా 60.20 చ.మీ.లు. మరియు ఆర్.ఎస్.నం.7(పి), 8,9 (పి), 17 (పి), ఆర్‌సిసి రూఫ్డ్ నిర్మాణంలో ప్లాట్ నం.424, ప్రస్తుత మున్సిపల్ వార్డు నం.31ఎ, పాత మూల్యాంకనం నం.31047ఎ/424, కొత్త మూల్యాంకనం నం.83432, డో.నం.76-17-424, శ్రీ. కోట కిరణ్ కుమార్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.14683/2006 మరియు క్రింది విధమైన హద్దులు: సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.425, ఝాన్సీ లక్ష్మి యొక్క ఆస్తి ఎఎ-36-0, పడమర: ప్లాట్ నం.444 లో ఆస్తి, ఉత్తరం: ప్లాట్ నం.423లో తుల్లూరి రాధిక యొక్క ఆస్తి.
స్థిరాస్తి యొక్క షెడ్యూల్-2 : కృష్ణాజిల్లా, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, భీమవరం, ఊర్మిళ సుబ్బారావు నగర్ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సైట్ యొక్క విస్తీర్ణం 72.0 చ.గ.లు. లేదా 60.20 చ.మీ.లు. మరియు ఆర్.ఎస్.నం.7 (పి), 8,9(పి), 17(పి)లో ఆర్‌సిసి రూఫ్డ్ నిర్మాణం, ప్లాట్ నం.465, ప్రస్తుత మున్సిపల్ వార్డు నం.3ఎ, పాత మూల్యాంకనం నం.31047ఎ/23, కొత్త మూల్యాంకనం నం.79969, డో.నం.76-17-465 శ్రీ. కోట వనిత పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.2956/2014 మరియు క్రింది విధమైన హద్దులు: సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.461 ఆస్తి, దక్షిణం: ప్లాట్ నం.464 ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.466 ఆస్తి.

*తదుపరి వడ్డీతో, అదనంగా వడ్డీ సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన మరింత ప్రత్యేకంగా వివరించిన రేటు వద్ద, అదనపు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు వగైర చెల్లించవలసిన మరియు/లేదా తెలిసినమేర తేదివరకు అనుభవించినవి. ముందు చెప్పి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు) విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు. బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగానూ అమ్మకం, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగానూ ముందు చెప్పిన సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేధించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

తేది: 26.04.2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

సహకార బ్యాంక్‌లకు ఆర్‌బిఐ షాక్

ముంబయి : పలు నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను నాలుగు సహకార బ్యాంకులకు ఆర్‌బిఐ షాక్ ఇచ్చింది. ఈ జాబితాలోని తమిళనాడు స్టేట్ అపెక్స్ కో-ఆపరేటివ్ బ్యాంక్, బాంబే మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్, జనతా సహకరి బ్యాంక్, బరన్ నాగ్రిక్ సహకరి బ్యాంక్‌లపై కొరడా ఝులిపించింది. ఆయా బ్యాంకులకు రూ.44 లక్షల భారీ జరిమానా విధించింది. తమిళనాడు స్టేట్ అపెక్స్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు గరిష్టంగా రూ.16 లక్షలు, బాంబే మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు రూ.13 లక్షలు, జనతా సహకరి బ్యాంక్‌కు రూ.13 లక్షలు, బరన్ నాగ్రిక్ బ్యాంకుకు రూ.2 లక్షల చొప్పున ఆర్‌బిఐ జరిమానా వేసింది.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మే 13న జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. కోర్టుల్లో పెండింగ్‌లో ఉండే అన్ని రకాల రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్, మోటారు ప్రమాద పరిహార, లేబర్, సివిల్ కేసులు, కోర్టుల వరకు వెళ్లని రాజీ పడదగిన తగాదాలు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని న్యాయసేవాధికార సంస్థ తెలిపింది. లోక్ అదాలత్‌లో పాల్గొనాలనుకునేవారు కోర్టు ఆవరణలో ఉండే న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపింది.

సునీత రాజకీయ ప్రవేశమంటూ పోస్టర్లు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)/కడప అర్బన్

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నారంటూ కడప జిల్లా ప్రొద్దుటూరులో పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారం కడప జిల్లా ప్రొద్దుటూరులో కలకలం రేపుతోంది. ' జై తెలుగుదేశం. రాజకీయ రంగప్రవేశం చేయనున్న సునీతమ్మ గారికి స్వాగతం సుస్వాగతం' పలికే పోస్టర్లు రాత్రికి రాత్రే వెలిశాయి. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, శివాలయం, ఒఎంఆర్ కాలనీ, టిబి రోడ్డు, గాంధీ రోడ్డు, మైదుకూరు రోడ్డు, కొర్రపాడు రోడ్లల్లో పోస్టర్లు వేయడం సంచలనం రేకెత్తిస్తోంది. టిడిపి బ్యానర్లతో కూడిన ఈ పోస్టర్లలో సునీత ఫొటోతో పాటు ఆమె తండ్రి వివేకా, భర్త రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, అచ్చెన్నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి ఫొటోలు ఉన్నాయి. ఉద్దేశ పూర్వకంగా ఆకతాయిలు ఎవరైనా వీటిని ప్రచురించి, అతికిం చారా అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆ పోస్టర్లతో టిడిపికి సంబంధం లేదని ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసు శాఖ తక్షణం విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పోస్టర్లు దారుణం : మాజీ ఎమ్మెల్యే 'వరద'

సునీత రాజకీయాల్లోకి వస్తున్నారన్న పోస్టర్లు వేయించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి అన్నారు. డాక్టర్‌గా ఉండి సేవ చేస్తున్న సునీతమ్మపై ఇలాంటి ప్రచారాలు చేయడం సరికాదన్నారు.

బెనిఫిట్స్ చెల్లించాలి

- ఎపిఎస్ ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రిటైర్డు ఆర్‌టిసి ఉద్యోగులకు తక్షణమే అన్ని రకాల రిటైర్మెంటు బెనిఫిట్స్‌ను చెల్లించాలని ఎపిఎస్ ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె గంగాధరరావు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసిలో గత రెండేళ్లుగా రిటైర్డు అయిన 700 మంది ఉద్యోగులు ఎలాంటి బెనిఫిట్స్ అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. గ్రాట్యూటీ, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ సెటిల్ చేయడం లేదని తెలిపారు. తక్షణమే రిటైర్డు ఆర్‌టిసి ఉద్యోగులకు అన్ని రకాల బెనిఫిట్స్‌ను చెల్లించాలని కోరారు. వైద్యసేవలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ద్వారకా తిరుమలరావును కలిసిన వారిలో వాల్తేరు డిపో రిటైర్డు డ్రైవరు ఎ బాబు తదితరులు ఉన్నారు.

మహాయాగ స్థలం పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర సంక్షేమం కోసం మే 12 నుంచి 17 రోజులపాటు దేవాదాయశాఖ ఆధ్వర్యాన చండీరుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మి మహాయాగాన్ని తలపెట్టనున్నట్లు దేవాదాయశాఖ కమిషనరు ఎస్ సత్యనారాయణ తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో యాగం కోసం చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఒక్కో యాగశాలలో 108 కలశాలతో యాగం చేయనున్నట్లు కమిషనరు తెలిపారు. మే 17న పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందన్నారు. ట్రాఫిక్, ప్రొటోకాల్ వంటి అంశాలకు సంబంధించి జిల్లా కలెక్టరు, నగర పోలీస్ కమిషనరు సూచనలు, సలహాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

అద్దె బస్సు కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసిలోని అవుట్‌సోర్సింగ్, అద్దె బస్సు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సమానపనికి సమాన వేతనం అనే సుప్రీం కోర్టు తీర్పున అనుసరించి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను పెంచాలని కోరారు. అద్దె బస్సుల్లో పనిచేసే డ్రైవర్లకు వేతనాలు పెంచాలని, పిఎఫ్, ఇఎస్ఐ వంటివి అమలు చేయాలని కోరారు. ఆర్‌టిసిలో కొత్తగా చేసుకునే రిక్రూట్‌మెంట్‌లలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులపై పనిభారం పెంచొద్దు : ఎన్ఎంయు

ఆర్‌టిసిలో కేడర్ స్ట్రెంగ్త్ పేరుతో ఉద్యోగులపై పనిభారం పెంచొద్దని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసిలో సర్దుబాటు పేరుతో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు.

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

सत्यमेव जयते
BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

Rc.No.Land-7/844/2022 **తేది.24.04.2023**

జాతీయ రహదారుల చట్టం, 1956 (48/1956) సెక్షన్ 3జి (3) క్రింద జారీచేయటమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ జిల్లా, జాతీయ రహదారి నెం. NH-65 లోని (i) నందిగామ బైపాస్ కి.మీ.220.700 నుండి 226.600 వరకు (డిజైన్ చైనేజ్ కి.మీ 220.700 నుండి 227.480) మరియు (ii) కంచికచర్ల బైపాస్ కి.మీ. 238.200 నుండి 245.400 వరకు (డిజైన్ చైనేజ్ కి.మీ 238.200 నుండి 245.760) కింద **ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా మరియు మండలంలోని** విస్తరించియున్న భూమి నందు నిర్మించుట (వెడల్పు చేయుట / రెండు/ఆరు లైన్లు వగైరా), మెయింటెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూల్‌లో తెలిపిన భూములు, నిర్మాణాలు మరియు చెట్లు మొదలగు వాటితో భారత ప్రభుత్వం, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారులు మంత్రిత్వశాఖ వారి ఉత్తర్వులు **ఎస్.ఓ..నెం.77 (ఇ) తేది.05-01-2023** ప్రకటించిన భారత ప్రభుత్వ గెజిట్ ఎక్స్ట్రా ఆర్డినరీ ప్రతి నెం.74, పార్ట్-2, సెక్షన్-3, సబ్‌సెక్షన్-(ii) **తేది.06-01-2023** నందు ప్రచురించిన ప్రకారం 1956 జాతీయ రహదారుల చట్టం (48/1956) యొక్క 3డి (2) సెక్షన్ క్రింద భారత ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఋణ విముక్తియై ధారాదత్తమైనది.
అట్టి భూములుతో సంబంధం, ఆసక్తిగల వ్యక్తులు అందరూ తమ భూములకు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లు, వాటి జిరాక్స్ కాపీలు, పట్టాదారు పాస్‌పుస్తకములు, టైటిల్ డీడ్స్ మరియు కట్టడములు ఏమైన ఉన్నచో వాటి అప్రూవుడ్ ప్లానులు, పన్ను అసెస్‌మెంటు మరియు పన్ను రశీదుతో స్వయంగా కానీ లేక ప్రతినిధి ద్వారా లేదా న్యాయవాది ద్వారా జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, విజయవాడ నందు కాంపిటెంట్ అథారిటీ భూసేకరణ మరియు జాయింట్ కలెక్టర్, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వారి సమక్షమునకు ఈ దిగువ తెలిపిన తేదీన హాజరు కావలెను.

జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ జరుగు స్థలము	తేది & సమయం
ఎన్‌టిఆర్	నందిగామ	నందిగామ	పింగళి వెంకయ్య మీటింగ్ హాల్, కలెక్టరేట్, ఎన్టీఆర్ జిల్లా.	28.04.2023 ఉ॥ 10.00 గం.లకు

షెడ్యూలు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ రహదారి NH-65 లోని కి.మీ. 220.700 నుండి కి.మీ. 226.600 (కి.మీ.220.700 నుండి కి.మీ.227.480 వరకు డిజైన్ చైనేజ్) వరకు ఉన్న 2 లేన్ నందిగామ బైపాస్‌లో 6 లేనింగ్ కోసం భూమి యొక్క విస్తీర్ణంలో నిర్మాణంతో లేదా లేకుండా సేకరించాల్సిన భూమి యొక్క సంక్షిప్త వివరణ. EPC మోడ్‌లో NHDP ఫేజ్ IV క్రింద.

క్రమ సంఖ్య	సర్వే/ ప్లాట్ నెం.	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం చ॥.మీటర్లు	భూమి యజమాని / ఆసక్తికల వ్యక్తుల పేర్లు	నిర్మాణాలు సమాచారం
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
గ్రామం పేరు : నందిగామ						మండలం పేరు : నందిగామ
1	430/2B	ప్రైవేట్	మెట్ట	20	1) చల్లా బ్రహ్మేశ్వరరావు	నిల్
2	640/1B1A2	ప్రైవేట్	మెట్ట	1943	1) కొంగర అనంతయ్య, 2) కొంగర.నరసింహారావు, 3) బట్టు.రవి, 4) మన్నెం విజయలక్ష్మి తదితరులు	
3	640/3A1B	ప్రైవేట్	మెట్ట	769	1) వాసిరెడ్డి శివ రామ కృష్ణ ప్రసాద్ 2) సి.హెచ్. శ్రీ కృష్ణయ్య తదితరులు	
4	694/1A1A2	ప్రైవేట్	మెట్ట	202	1) కొమరగిరి రామ్మోహనరావు తదితరులు	
5	694/1B3A2	ప్రైవేట్	మెట్ట	121	1) యజ్ఞ నారాయణ శర్మ తదితరులు	
6	695/3B1	ప్రైవేట్	మెట్ట	162	1) కోవెలమూడి వెంకట నారాయణ, 2) కిలారు సంగమేశ్వరరావు	
7	716/4A1A	ప్రైవేట్	మెట్ట	688	1) మొవ్వ శేషగిరి రావు, 2) మన్నెపల్లి వినయ్ కుమార్, 3) ఎల్లెల్లి రాంబాబు, 4) మైనీడి పూర్ణ చంద్రరావు, 5) నల్లగొండ రామకృష్ణ తదితరులు	
8	867/3A1B	ప్రైవేట్	మెట్ట	546	1) కాపా భాను ప్రసాద్, 2) పులివర్తి.అంజలి, 3) పొందురి సీతయ్య, 4) కాపా కృష్ణ ప్రసాద్ తదితరులు	
9	867/6A2	ప్రైవేట్	మెట్ట	729	1) మద్దాలి కృష్ణారావు, 2) మద్దాలి.రాఘవరావు, 3) మద్దాలి శ్రీనివాసరావు, 4) మద్దాలి చిన్నారావు 5) వసంత సత్య నారాయణ, 6) వసంత నాగ మల్లేశ్వరి తదితరులు	
			మొత్తం	5180		

సం/- డా.పి.సంపత్ కుమార్, I.A.S.,
కాంపిటెంట్ అథారిటీ భూ సేకరణ &
జాయింట్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ.

సంపాదకీయం

సురక్షితంగా తీసుకురండి

అంతర్యుద్ధంతో అగ్నిగుండంలా తయారైన సూడాన్‌లో చిక్కుకున్న వేలాదిమంది భారతీయులు అక్కడి నుంచి ఏవిధంగా బయటపడాలో తెలీక తల్లడిల్లుతున్నారు. ఇప్పటికే కేరళకు చెందిన వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణకు సంబంధించి ఇద్దరు మిలట్రీ నాయకుల మధ్య చర్చలు విఫలం కావడంతో రాజధాని ఖార్టూమ్ సహా ఆ దేశంలో రక్తం ఏరులై పారుతోంది. అమెరికా, ఐరోపా, గల్ఫ్ సహా అనేక దేశాలు నాలుగైదు రోజులుగా తమ దేశాల ప్రజల తరలింపు ప్రక్రియను చేపట్టాయి. ఎట్టకేలకు ప్రభుత్వం భారతీయుల తరలింపునకు చర్యలు చేపట్టింది. పోర్ట్ సూడాన్ నుంచి 278 మంది భారతీయుల తొలి బృందం బయల్దేరింది.

ఆర్మీ తిరుగుబాటుతో నాటి అధ్యక్షుడు, నియంత ఒమర్ అల్ బషీర్‌ను 2019లో సైన్యం గద్దెదింపి, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటైంది. 2021లో ఆ ప్రభుత్వాన్ని అబ్దుల్ ఫత్తా అల్ బుర్హాన్, మహమ్మద్ హమ్దాన్ డాగలో (హెమడ్తీ) కలిసి కూల్చివేశారు. ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం గత ఏడాది చివర్లో ఎన్నికలు నిర్వహించి, పౌర ప్రభుత్వాన్ని నెలకొల్పాలి. కానీ, బుర్హాన్ ఆ పనిచేయలేదు. హెమడ్తీ, పౌర పార్టీల కూటమైన ఫోర్సెస్ ఫర్ ఫ్రీడమ్ అండ్ ఛేంజ్ (ఎఫ్ఎఫ్‌సి)తో కలిసి బంగారం గనులు, ఇతర వెంచర్ల ద్వారా సంపద వెనకేసుకున్నారు. లక్షమంది సైన్యమున్న ఆర్‌ఎస్‌ఎఫ్‌ను సైన్యంలో విలీనం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ పరిణామాలతో సైన్యం, ఆర్‌ఎస్‌ఎఫ్ మధ్య ఈ నెల 15 నుంచి కాల్పులు, ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ ప్రజలు కోలుకోలేని సంక్షోభంలో చిక్కుకుని, రోడ్లన్నీ శవాల కుప్పలై, ఆహారం దొరక్క ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. లక్షల మంది సూడాన్ ప్రజలు దేశం విడిచి పారిపోయారు. ఇప్పటి వరకూ 459 మంది మరణించినట్లు, నాలుగు వేల మందికిపైగా తీవ్ర గాయపడినట్లు డబ్ల్యుహెచ్ఓ ప్రకటించింది.

అమెరికా, బ్రిటన్ తమ దౌత్యవేత్తలను, వారి కుటుంబాలను ప్రత్యేక హెలికాప్టర్ల ద్వారా పొరుగుదేశమైన ఇథియోపియాకు సురక్షితంగా పంపించాయి. జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వందలాదిమందిని రక్షించాయి. సౌదీ అరేబియా సముద్రమార్గంలో 150 మందిని సురక్షితంగా జెడ్డాకు తీసుకొచ్చింది. అందులో పనిచేస్తున్న ముగ్గురు భారతీయులు కూడా సూడాన్ నుంచి తప్పించుకుని రాగలిగారు. ఫ్రాన్స్ మరో ఐదుగురు భారతీయులను రక్షించింది.

వాస్తవానికి సూడాన్‌తో భారత్‌కు చాలా మంచి సంబంధాలున్నాయి. సుదీర్ఘ అంతర్యుద్ధం అనంతరం 2011లో సూడాన్‌ను విభజించి దక్షిణ సూడాన్ దేశాన్ని ఏర్పాటు చేయడంలో మనదేశం ప్రధాన పాత్ర పోషించింది. ఆ దేశంతో 150 ఏళ్లకుపైగా సంబంధాలున్నాయి. సూడాన్‌లో ఐదు వేల మందికిపైగా భారతీయులు చిక్కుకున్నారని, వారిలో కేరళీయులే 300 మందికిపైగా ఉన్నారని, వారిని రక్షించాలని ఈ నెల 21వ తేదీనే కేరళ సి.ఎం పినరయి విజయన్ ప్రధానికి లేఖ రాశారు. అయినప్పటికీ, మీనమేషాలు లెక్కిస్తూ కూర్చొంది. దీనిపై అన్ని వైపుల నుంచి విమర్శలు రావడంతో 'ఆపరేషన్ కావేరి' పేరుతో ఇప్పుడు హడావిడి చేస్తోంది.

మోడీ నేతృత్వంలో భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద శక్తిగా మారిందంటూ నిత్యం ఊదరగొట్టే ప్రభుత్వం సూడాన్ లాంటి అతి చిన్న దేశంలో చిక్కుకున్న వారిని సకాలంలో రక్షించలేని దుస్థితిలో ఉంది. అమెరికా, యూరోపియన్ దేశాలు, గల్ఫ్ దేశాలు మనకంటే ముందుండటం గమనార్హం. విదేశాంగమంత్రి జైశంకర్ న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్, అమెరికా అధికారులతో చర్చలు జరిపినప్పటికీ కాల్పుల విరమణ లేదా భారతీయ పౌరుల భద్రత గురించి పట్టించుకోలేదు. ఆపరేషన్ కావేరి బాధ్యత చూస్తున్న విదేశాంగశాఖ సహాయ మంత్రి, కేరళకు చెందిన వి.మురళీధరన్ సూడాన్‌లో మరణించిన మలయాళీ మృతదేహాన్ని కేరళకు రప్పించడంలో విఫలమయ్యారు. ఉక్రెయిన్‌లో భారతీయులను సకాలంలో సురక్షితంగా రక్షించడంలో దారుణ వైఫల్యాన్ని మూటగట్టుకున్న మోడీ ప్రభుత్వం సూడాన్ లోనూ అదే తప్పు చేసింది. బాంబులు, తుపాకుల మధ్య ఆకలి దప్పులతో అలమటిస్తున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు కేంద్రం అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలి.

మహనీయుని మాట

పాఠకుని నుంచి తక్కువ సమయం తీసుకుని ఎక్కువ విజ్ఞానం అందించే రచయిత ప్రతిభావంతుడు.

- సి.సి. కోల్టన్, బ్రిటిష్ రచయిత

విశ్లేషణ

ఓపెన్ యాక్సెస్ డెవలపర్లకిచ్చే రాయితీలు ఎవరు భరించాలి?

ఎం. వేణుగోపాలరావు

రాష్ట్ర ప్రభుత్వం 2015 ఫిబ్రవరిలో ప్రకటించిన పవన, సౌర విద్యుత్ విధానాలలో ఆ ప్రాజెక్టుల డెవలపర్లు విద్యుత్‌ను డిస్కాంలకు, స్వంత వినియోగానికి, ఓపెన్ యాక్సెస్ కింద విద్యుత్‌ను ఇతరులకు అమ్ముకునేందుకు సంబంధించి అనేక రాయితీలను ప్రకటించింది. ఆ విధానాల స్థానంలో 2019 జనవరి మొదటి తేదీన రాష్ట్ర ప్రభుత్వం సౌర, పవన, సౌర పవన మిశ్రమ విద్యుత్ విధానాలను ప్రకటించింది. అంతకు ముందు ఈ ప్రాజెక్టులకు ప్రకటించిన రాయితీలను, ప్రోత్సాహకాలను, మినహాయింపులను ఉపసంహరిస్తూ, ప్రభుత్వం 2019 నవంబరు 18న 35వ నంబరు జీవో జారీ చేసింది. ఎ.పి డిస్కాంల క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, వాటి ఆర్థిక పరిస్థితిని పటిష్టం చేసేందుకు అమలులో ఉన్న విధానాలను ఆ విధంగా సవరించినట్లు జీవోలో ప్రభుత్వం పేర్కొంది. గత విధానాలకు అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి ఆనాడు చేసిన రెగ్యులేషన్లను సవరించాలని కోరుతూ డిస్కాంల తరపున ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ దాఖలు చేసిన అయిదు పిటిషన్లపై కమిషన్ 2020 మార్చిలో బహిరంగ విచారణ ప్రక్రియను చేపట్టింది.

రాయితీలు, ప్రోత్సాహకాలను గతం నుండి అమలులోకి వచ్చే విధంగా ఉపసంహరించటాన్ని సవాలు చేస్తూ కొందరు డెవలపర్లు హైకోర్టు నుండి కమిషన్ విచారణపై స్టే పొందారు. ఆ తరువాత, 35వ నంబరు జీవో లో చేసిన సవరణలు ఆ తరువాత కాలంలో అమలులో ఉంటాయని, 2019 నవంబరు 18వ తేదీ తరువాత నెలకొల్పే పునరుత్పత్తి విద్యుత్ (ఆర్ఈ) ప్రాజెక్టులకు ఆ సవరణలు (ప్రోత్సాహకాలు, రాయితీల ఉపసంహరణ) వర్తిస్తాయని పేర్కొంటూ 2021 మార్చి ఒకటవ తేదీన 1వ నంబరు జీవోను ప్రభుత్వం జారీ చేసింది. 2015 విధానాలలో ప్రసార, వీలింగ్ ఛార్జీల మినహాయింపు, బ్యాంకింగ్ సదుపాయం (తమకు మిగులుగా ఉన్న విద్యుత్‌ను డిస్కాంలకు ఇచ్చి, కమిషన్ నిబంధనలలో పేర్కొన్న కాలంలో తిరిగి తీసుకొనటం లేదా కమిషన్ నిర్ణయించిన మొత్తాన్ని ఆ విద్యుత్‌కు పొందటం), పంపిణీ నష్టాల నుండి మినహాయింపు, ఇతరులకు అమ్మే విద్యుత్‌పై క్రాస్ సబ్సిడీ సర్చార్జి, అదనపు సర్చార్జి చెల్లింపు నుండి మినహాయింపు, వాణిజ్యపరంగా పనిచేయటం ప్రారంభమైన తేదీకి ముందు గ్రిడ్ లోకి పంపిన విద్యుత్‌ను బ్యాంకు చేసిన విద్యుత్‌గా పరిగణించటం, ఈ ప్రాజెక్టుల ఓపెన్ యాక్సెస్ జనరేటర్లు ఒక రోజు ముందు వీలింగ్ షెడ్యూలును ప్రకటించనవసరం లేదని, ఆ ప్రాజెక్టులు గ్రిడ్‌లో చేర్చిన విద్యుత్‌ను షెడ్యూలు చేసిన విద్యుత్‌గానే భావించాలని, ఓపెన్ యాక్సెస్ జనరేటర్లు వాస్తవంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను షెడ్యూలు ఉత్పత్తిగా పరిగణించటం ఆ రాయితీలు, ప్రోత్సాహకాలలో ఉన్నాయి. వాటి వల్ల తమకు సాంకేతికంగా సమస్యలు వస్తున్నాయని, ఆర్థికంగా భారాలు పడుతున్నాయని డిస్కాంలు తమ పిటిషన్లలో వివరించాయి. విద్యుత్ డెవలపర్లకు ప్రభుత్వం రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలు కల్పిస్తే, అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించాలి. అయితే, ప్రభుత్వ విధానాలలో గాని, వాటికి అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి జారీ చేసిన రెగ్యులేషన్లలోగాని అలా స్పష్టం చేయకుండా దాటవేశాయి. దానితో ఆ భారాలన్నీ డిస్కాంలపై, అంటే వాటి వినియోగదారులపై పడుతున్నాయి. ఓపెన్ యాక్సెస్ కింద డెవలపర్లు ఇతరులకు అమ్మే విద్యుత్ లావాదేవీలతో డిస్కాంలకు, వాటి వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేదు.

> **విద్యుత్ డెవలపర్లకు ప్రభుత్వం రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలు కల్పిస్తే, అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించాలి. అయితే, ప్రభుత్వ విధానాలలో గాని, వాటికి అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి జారీ చేసిన రెగ్యులేషన్లలోగాని అలా స్పష్టం చేయకుండా దాటవేశాయి. దానితో ఆ భారాలన్నీ డిస్కాంలపై, అంటే వాటి వినియోగదారులపై పడుతున్నాయి. ఓపెన్ యాక్సెస్ కింద డెవలపర్లు ఇతరులకు అమ్మే విద్యుత్ లావాదేవీలతో డిస్కాంలకు, వాటి వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేదు.**

ప్రభుత్వమే ఆ భారాల మొత్తాన్ని భరించాలని రెగ్యులేషన్లను సవరించి, అమలు చేయాలని కోరినా, గత కమిషన్ పట్టించుకోలేదు. డిస్కాంల పిటిషన్లపై ఆరు సార్లు లిఖిత పూర్వకంగా మేము దాఖలు చేసిన నివేదనలలో ఈ అంశాన్ని వివరంగా లేవనెత్తినా, ప్రస్తుత కమిషన్ కూడా దానిని పట్టించుకోలేదు. రాయితీలు, ప్రోత్సాహకాల ఉపసంహరణ 2019 నవంబరు 18 తరువాత నెలకొల్పిన ప్రాజెక్టులకు వర్తిస్తుందని ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టుకు సమర్పించామని, ఆ కేసు ముగిసిందని డిస్కాంల తరపు సీనియర్ న్యాయవాది పి.శివరావు కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ నెల 21న ఇచ్చిన ఉత్తర్వులో కమిషన్ డెవలపర్లు, వారి సంఘాలు చేసిన నివేదనలను, డిస్కాంలు చేసిన వాదనలను పొందుపరిచింది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా మేము చేసిన వివరమైన లిఖిత పూర్వక నివేదనలను పూర్తిగా విస్మరించి, గత నెల 15న జరిగిన బహిరంగ విచారణలో బ్యాంకింగు సదుపాయం కొనసాగించాలని డిస్కాంలు ప్రతిపాదించటంపై మౌఖికంగా మేము గట్టి అభ్యంతరం తెలపడాన్ని, బ్యాంకింగు సదుపాయాన్ని ఉపసంహరించాలని కోరటాన్ని మాత్రమే కమిషన్ తన ఉత్తర్వులో పొందుపర్చింది. ఆ రోజు బహిరంగ విచారణలో ఇతరులెవరూ వాదనలు చేయలేదు.

బ్యాంకింగు సదుపాయం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులకు సంబంధించి డిస్కాంల నివేదనలను తగు సమయంలో నియంత్రణ ప్రక్రియ ద్వారా సమగ్ర డీవియేషన్ సెటిల్మెంట్ రెగ్యులేషన్‌ను జారీ చేసేటపుడు పరిగణిస్తామని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. బ్యాంకింగు సదుపాయాన్ని ఉపసంహరించాలన్న నివేదనను అంగీకరించటం లేదని పేర్కొంది. విచారణ సందర్భంగా పై రాయితీలు, ప్రోత్సాహకాల ఉపసంహరణ 2019 నవంబరు 18 తరువాత నెలకొల్పే ప్రాజెక్టులకు వర్తిస్తుందని ఉత్తర్వు ఇవ్వాలని డిస్కాంల న్యాయవాది కోరగా, దానికి వేరే పిటిషన్ దాఖలు చేయాలని చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి చెప్పారు. కమిషన్ విచారణ జరుపుతున్న పిటిషన్లు దాఖలు చేసింది అందుకోసమేనని శివరావు స్పష్టం చేశారు. అయితే, కమిషన్ తన ఉత్తర్వులో ఆ విధంగా ప్రోత్సాహకాల ఉపసంహరణ అమలులోకి వస్తుందని పేర్కొనలేదు. పైగా, డిస్కాంలు కోరినట్లు 2005, 2006 నాటి రెండవ నంబరు రెగ్యులేషన్లను సవరించాల్సిన అవసరం లేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది.

ప్రభుత్వ విధానాల ప్రకారం రెగ్యులేషన్లు చేస్తున్న, వాటిని కొనసాగిస్తున్న కమిషన్ ప్రభుత్వ విధానాల ప్రకారమే పై విధంగా ప్రోత్సాహకాలు, రాయితీల ఉపసంహరణ అమలుకు కూడా నిబంధనలను సవరిస్తూ ఉత్తర్వులనీయాలి. తనంత తాను అలా ప్రోత్సాహకాలను కల్పించటానికి, ఉపసంహరించటానికి కమిషన్‌కు అధికారం లేదని ఆచరణ నిర్ధారిస్తున్నది. ప్రభుత్వం అలా రాయితీలను కల్పిస్తూ విధానాలను ప్రకటించినపుడు, అందుకయ్యే ఆర్థిక భారాన్ని డిస్కాంల వినియోగదారులపై మోపకుండా ప్రభుత్వమే భరించాలని కూడా కమిషన్ స్పష్టం చేయాలి. 2019 నవంబరు 18 తరువాత నెలకొల్పే సంబంధిత ప్రాజెక్టులకు పైన పేర్కొన్న రాయితీలు, ప్రోత్సాహకాలు వర్తించబోవన్న ప్రభుత్వ విధానానికి అనుగుణంగా కమిషన్ ఉత్తర్వు ఇవ్వకపోవటం, సంబంధిత రెగ్యులేషన్లను సవరించకపోవటం వల్ల ఆ తేదీ తరువాత నెలకొల్పే ప్రాజెక్టులకు కూడా ఆ రాయితీలు, ప్రోత్సాహకాలు అమలు జరుగుతాయని భావించాలి. అంటే, ప్రైవేటు డెవలపర్లకు ప్రయోజనం కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాలు నిర్ణీత కాలం కొనసాగుతాయి. వాటివల్ల ఏర్పడే ఆర్థిక భారాలను డిస్కాంలు, వాటి వినియోగదారులు భరిస్తూనే ఉండాలి. అలాంటి భారాలను నివారించే ప్రభుత్వ విధానంలోని అంశాలు అమలు లోకి రావు. సవరించకుండా కొనసాగే కమిషన్ రెగ్యులేషన్లనే డిస్కాంలు పాటిస్తూ పోవాలి. ఇలాంటి ప్రశ్నార్థక వైఖరితో జారీ అయిన కమిషన్ ఉత్తర్వును సమీక్షించి, సముచితంగా సవరించాల్సిన అవసరం ఉంది.

(వ్యాసకర్త విద్యుత్ రంగ నిపుణులు, సెల్ : 9441193749)

★

జనవాక్యం

టెండర్లు అవసరమా...

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు పలు పనులు, సేవల కోసం పదే పదే టెండర్లు వేస్తున్నా గుత్తేదార్లు ముందుకు రావడం లేదు! గతంలో ఇలాంటి దుస్థితి చూడలేదు. మరోవైపు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తేదార్లు కోర్టులకు పోవడం, ఆందోళనకు దిగడం చూస్తున్నాం! ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చావు కబురు చల్లగా చెప్పినట్లు రాష్ట్ర ఖజానా నిండుకుందని చెప్పారు. ఇక ప్రభుత్వం టెండర్లు వేయడం, ఎవరూ ముందుకు రాలేదని పత్రికల్లో వార్తలు రావడం ప్రభుత్వానికే తలవంపులు. టెండర్ల ప్రక్రియను ఆర్థిక పరిస్థితి మెరుగు పడేవరకు నిలిపివేయడం ఉత్తమం?

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా.

సామాన్యుడికి రైలు దూరం

రైలు ప్రయాణ రుసుములు పెరిగినప్పటికి పాసెంజర్ రైలులో ప్రయాణించే వారికి క్రాసింగ్ ఇబ్బందులు తప్పట్లేదు. ప్రత్యేక రైళ్లు, సూపర్ ఫాస్ట్ తదితర వాటికి మార్గం కోసం స్టేషన్లలోనే నిలిపేస్తున్నారు. ఒక్కసారి ఆగితే మళ్ళీ బండి ముందుకు ఎప్పుడు కదులుతుందో తెలీని పరిస్థితి. నిర్ణీత సమయానికి పాసెంజర్ రైళ్లు చేరుకున్న సందర్భాలు వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. గంటలకొలది ఆలస్యంతో పాటు ఒక్కోసారి ముందస్తు సమాచారం లేకుండానే పాసెంజర్ రైళ్లను రద్దు చేయడం మొదలగునవి వీటి పట్ల పాలకులకు, అధికారులకు ఉన్న శ్రద్ధాసక్తులను ప్రతిబింబిస్తుంది. ఇదిలా ఉండగా రైల్వేస్టేషన్‌లో రద్దీ నియంత్రణ లక్ష్యంగా రైల్వేశాఖ ప్లాట్‌ఫారం టికెట్ ధరలు అమాంతం పెంచింది. ఇది ఒకింత మంచి చేస్తున్నప్పటికీ వృద్ధులు, దివ్యాంగుల సహాయార్థం గమ్యస్థానం స్టేషన్‌కి వచ్చే వారికి ఇది భారంగా మారింది. ఒక్కోసారి ప్రయాణ టికెట్ కన్నా ప్లాట్‌ఫారం టికెట్ ధర ఎక్కువగా ఉంటోందన్న విషయం తెలిసిందే. మరోవైపు కోవిడ్‌కి ముందు ఉన్న రాయితీలు సైతం ఇప్పుడు లేకపోవడం రైలు ప్రయాణం వృద్ధులకు అదనపు భారంగా మారింది. ఇటీవల రైల్వే స్థాయి సంఘం సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీని తిరిగి అందుబాటులోకి తీసుకు రావాలని సిఫార్సు చేసినప్పటికీ రైల్వేశాఖ దానిని తిరస్కరించింది. ఇప్పటికే అన్ని వర్గాల ప్రయాణికులకు 50 శాతం పైగా రాయితీ ఇస్తున్నాం కాబట్టి అదనంగా రాయితీలు ఏం అవసరం లేదని తేల్చి చెప్పింది. పెరిగిన జీవన వ్యయంతో పాటు ఆరోగ్య ఖర్చులకు తోడు ఈ రాయితీ నిలుపుదల ఆయా వర్గాల ప్రజలకు పెను భారమే. భారీ రుసములతో ఒక వైపు ప్రజల నడ్డి విరుస్తూ మరో వైపు ఎన్ని కోట్లు ఆదాయం ఆర్జించినా లాభమేముంది! పేద, మధ్య తరగతి ప్రజల కోసం రైల్వేశాఖ లాభాపేక్ష పక్కనపెట్టి చార్జీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రచించాలి. వృద్ధులకు రాయితీని పునరుద్ధరించాలి. తృతీయ స్థాయి ఆరోగ్య సేవల కోసం పల్లెల నుంచి మెట్రో నగరాలు రావాల్సి ఉంటుంది. రాయితీలు ఉంటే వారికి ఉపశమనం కలుగుతుంది.

- జి.వి.సాయికుమార్ గుంత

ఎవరిని నమ్మాలి!

రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని, ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉంది, తలసరి ఆదాయం పెరిగింది, పెట్టుబడులు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నాయని ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ వేదికల మీద నుంచి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఖజానాలో నిధులు లేవని చేతులెత్తేశారు! జగనన్నే మా భవిష్యత్తు అంటూ ఇంటింటికీ స్టిక్కర్లు అంటిస్తున్నారు! సి.ఎం గారు బటన్ నొక్కి రోజులు గడుస్తున్నా ఖాతాలో డబ్బులు పడలేదని లబ్ధిదారులు లబోదిబోమంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మాకే జీతాలు, బకాయిలు రాలేదంటూ ఉద్యోగులు ముక్తసరి సమాధానాలతో సరిపెడుతున్నారు. ఇక ప్రజలు ఎవరిని నమ్మాలి?

- కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ : editpageps@gmail.com

సమస్య

భూములు అమ్ముకుంటున్న పసుపు రైతులు



వల్లభనేని సాంబశివరావు

గత కొన్ని సంవత్సరాలుగా పసుపు పంట రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేల ఎకరాల్లో పండే పంట ఈ ఏడాది ఐదువేల ఎకరాలకు పరిమితం అయింది. గతంలో పంటవేసిన రైతులు లాభాలు రావడంతో కొద్దిపాటి భూములను కొనుగోలు చేశారు. నేడు పంట వేసిన రైతులు నష్టం పెరిగి కొద్దిపాటిగా ఉన్న భూములను అమ్ముకుంటున్నారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలంలో పసుపు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పంటల్లో కెల్లా ఖరీదైన పంట పసుపు. ఒక ఎకరా కౌలుతో సహా రూ.1.50 లక్షల నుండి రూ.1.60 లక్షల వరకూ ఖర్చవుతుంది. ఎకరాకు 25 క్వింటాళ్లు పండితే క్వింటా ఉత్పత్తి ఖర్చు రూ.6500 ఉంటుంది. 20 క్వింటాళ్లు పండితే ఉత్పత్తి ఖర్చు రూ.7500 ఉంటుంది. 15 క్వింటాళ్లు పండితే రూ.10,000 ఉంటుంది. కానీ మార్కెట్లో పసుపు పంట ఉత్పత్తి రేట్లు పెరుగుతున్నాయి. పొటాష్ రూ.1000 నుండి రూ.1700కు పెరిగింది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు ఖరీఫ్, రబీలో పెరిగాయి. 20-26 కాంప్లెక్స్ ఎరువు రూ.950 నుండి రూ.1450కి పెరిగింది. పురుగు మందుల ధరలు పెరిగాయి. పసుపు రేట్లు తగ్గాయి. 2023 జనవరి నాలుగున కొమ్ములు రూ.5525-6500 వరకూ ఉన్నాయి. అదే రోజు కాయ రూ.5000-5720 ధర పలికింది. జనవరి 19న కొమ్ములు రూ.5000 నుండి రూ.5825గాను, కాయ రూ.5000 నుండి రూ.5725గా పడ్డాయి. జనవరి 30న కొమ్ములు రూ.4600 నుండి రూ.5820గాను, కాయ రూ.4600-5850గాను ధర పలికింది. ఫిబ్రవరి 16న కొమ్ములు రూ.4700 నుండి రూ.5275 ధర పలికాయి. మార్చి 13న కొమ్ములు రూ.4700-5275 ధర వచ్చింది. ఏప్రిల్ 18న కొమ్ములకు రూ.4611 నుండి రూ.5280 ధర పలికాయి. కాయ రూ.4800 నుండి రూ.5050 దాకా రేట్లు పడ్డాయి. మొత్తంగా సగటు ధరలు రూ.5400 మించి రాలేదు. పసుపు ఉత్పత్తి ఖర్చులు, రేట్లు చూస్తే పసుపు రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారనేది వాస్తవం.

> **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పసుపు పంటను క్వింటాలు రూ.10 వేలు చేసి మొత్తం పంటనంతా కొనుగోలు చేయాలి. పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి. విత్తన పరిశోధనా కేంద్రాన్ని గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేసిన భూమిని బట్టి కుర్క్‌మెన్ శాతం ఎక్కువగా ఉండే విత్తనాన్ని అభివృద్ధి చేయాలి. పసుపు పంటను అభివృద్ధి చేసేందుకుగాను ప్రతి ఎకరాకు లక్ష రూపాయల ప్రోత్సాహక బహుమతి ఇవ్వాలి. ఎకరాకు లక్ష రూపాయల రుణం ఇవ్వాలి. విపత్తు వల్ల పసుపు పంట దెబ్బ తింటే ఎకరాకు రూ.రెండు లక్షలు పరిహారం ఇవ్వాలి. మార్కెట్లో ఈనామ్, ఈ-ఫారం పద్ధతులను తొలగించి పాత పద్ధతిలోనే పాటలు పెట్టే విధానాన్ని పునరుద్ధరించాలి. పసుపు ఆధారంగా పని చేసే కార్మికులకు పని భద్రతా చట్టం తీసుకురావాలి. అసంఘటిత కార్మిక సంక్షేమ బోర్డు చట్టాన్ని వీరికి వర్తింపజేయాలి.**

పసుపు పంటలో వస్తున్న మార్పులు

కొంతమంది వ్యాపార ప్రముఖులు వేస్తున్న అంచనాలను బట్టి గతంలో తమిళనాడు లోని ఈరోడ్, సేలం, చామరాజనగర్ మార్కెట్లలో 20 లక్షల బస్తాల నుండి ఈ ఏడాది పది లక్షల బస్తాలకు పంట తగ్గింది. పసుపు గిట్టుబాటుగాక చెరకు, కంద, పెండలం లాంటి పంటల మీదకు మళ్లారు. దుగ్గిరాల, కడప మార్కెట్లలో ఏడు ఎనిమిది లక్షల బస్తాలు వచ్చే పంట ఈఏడాది మూడు లక్షల బస్తాలకు తగ్గుతుందని అనుకుంటున్నారు. తెలంగాణలో నిజామాబాద్ మార్కెట్లో 15 లక్షల నుండి 16 లక్షల బస్తాలు వచ్చే పంట ఈ ఏడాది 10 లక్షల నుండి 11 లక్షలకు తగ్గుతుందని అనుకుంటున్నారు. వరంగల్, కె.సముద్రం మార్కెట్లలో నాలుగు లక్షల నుండి లక్ష బస్తాలకు తగ్గిందని తెలిసింది. మహారాష్ట్ర లోని సాంగ్లీ మార్కెట్లో 10 లక్షల నుండి 13 లక్షలకు పెరిగిందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్, బస్మత్‌నగర్, హింగేరీ, ప్రాంతాల్లో గత నాలుగు సంవత్సరాలుగా పంట బాగా పెరిగి 25 లక్షల నుండి 30 లక్షల బస్తాలకు పెరిగిందని చెబుతున్నారు. అంటే పాత సాంప్రదాయ ప్రాంతాల్లో మహారాష్ట్రలో పంట బాగా పెరిగింది. మన ప్రాంతంలో పంట ఉత్పత్తి ఖర్చులు పెరగడం, కుర్క్‌మెన్ శాతం తక్కువగా ఉండటం వల్ల పసుపు రేట్లు తక్కువగా ఉన్నాయని, మహారాష్ట్ర ప్రాంతంలో ఉత్పత్తి ఖర్చులు తక్కువగానూ, కుర్క్‌మెన్ శాతం ఎక్కువగా ఉండటంతో అధికరేట్లు వచ్చి లాభాలు పొందుతున్నట్లు చెప్పుకుంటున్నారు. మన ప్రాంతంలోనూ సేలం రకం విత్తనానికి ఈ మాత్రం రేట్లయినా పడుతున్నాయి. దుగ్గిరాల యార్డులో ఏ మాత్రం పసుపు పంట గిట్టుబాటు కాకుండా ఉంది. ఆంధ్రాలో 2021-2022 సంవత్సరాల్లో పసుపుకు రేటు పెరుగుతుందనే పుకారు వచ్చినందున 83,700 ఎకరాల్లో పంట వేశారు. రేట్లు పెరగలేదు. పైగా నష్టపోయారు. 2022-2023లో 45 వేల ఎకరాల్లోనే పసుపు పంట వేశారు. వచ్చే ఏడాది ఈ మాత్రం కూడా పంటవేసే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే కొనుగోళ్లు జరగనందువల్ల పేద రైతులు రూ.4200 నుండి రూ.4300కు కల్లాల్లోనే అమ్ముకుంటున్నారు.

గత పది సంవత్సరాలుగా రేట్లు గిట్టుబాటు గాక... గోడౌన్లలోను, ఇళ్ల వద్ద నిల్వబెట్టుకున్న పసుపు కొనుగోళ్లు జరగక... అలాగే ఉండిపోయింది. కొంతమంది రైతులు వారి సొంత పంటగాక రూ.పది లక్షలు అప్పులు తెచ్చి మరీ పసుపుకొని రేటు పెరుగుతుందని నిల్వబెట్టుకున్న వాళ్లు కూడా పూర్తిగా దెబ్బతినిపోయారు. బ్యాంకుల వారు జారీచేస్తున్న నోటీసులను చూసి బెంబేలెత్తిపోవడం లేదా ఆత్మహత్యలు చేసుకోవడం వంటి చర్యలకు దిగుతున్నారు. కొంతమందయితే మీరే పసుపు అమ్మేసుకోండి అని బ్యాంకర్ల ముందు చేతులెత్తేస్తున్నారు. పసుపు కొమ్ములు, కాయ కన్నా పసుపు పొడి వ్యాపారం భారీగా పెరిగింది. దుగ్గిరాలలో కిలో పసుపు రూ.100 నుండి రూ.120కి తయారవుతుందనుకుంటే పెద్దపెద్ద మాల్స్‌కు కిలో రూ.250 వేసి అమ్ముకుంటున్నారు. పసుపు రోగ నిరోధక శక్తి బలంగా ఉన్న పంట. ఆంధ్ర ప్రాంతంలో ప్రతి ఇంట్లోనూ పుసుపు నిల్వ ఉంటుంది. దీని ద్వారా ఫార్మా కంపెనీలు కొన్ని రకాల క్రీములు, సబ్బులు, టూత్‌పేస్టులను తయారు చేస్తున్నారు. పసుపు మీద వ్యాపారం చేసే ఎరువుల కొట్లు, పురుగు మందుల షాపులు, డీజిల్ పెట్రోలు కంపెనీలు, పసుపు కొనుగోలు చేసిన వ్యాపారులంతా ఆర్థికంగా స్థిరపడుతున్నారు. రైతు మాత్రం హారతి కర్పూరంలా కరిగిపోతున్నాడు.

పసుపు రైతును ఆదుకోవాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పసుపు పంటను క్వింటాలు రూ.10 వేలు చేసి మొత్తం పంటనంతా కొనుగోలు చేయాలి. పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి. విత్తన పరిశోధనా కేంద్రాన్ని గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేసిన భూమిని బట్టి కుర్క్‌మెన్ శాతం ఎక్కువగా ఉండే విత్తనాన్ని అభివృద్ధి చేయాలి. పసుపు పంటను అభివృద్ధి చేసేందుకుగాను ప్రతి ఎకరాకు లక్ష రూపాయల ప్రోత్సాహక బహుమతి ఇవ్వాలి. ఎకరాకు లక్ష రూపాయల రుణం ఇవ్వాలి. విపత్తు వల్ల పసుపు పంట దెబ్బ తింటే ఎకరాకు రూ.రెండు లక్షలు పరిహారం ఇవ్వాలి. మార్కెట్లో ఈనామ్, ఈ-ఫారం పద్ధతులను తొలగించి పాత పద్ధతిలోనే పాటలు పెట్టే విధానాన్ని పునరుద్ధరించాలి. పసుపు ఆధారంగా పని చేసే కార్మికులకు పని భద్రతా చట్టం తీసుకురావాలి. అసంఘటిత కార్మిక సంక్షేమ బోర్డు చట్టాన్ని వీరికి వర్తింపజేయాలి. తయారయ్యే ప్రతి వస్తువు నుండి వచ్చే పన్నుల్లో సగం రైతుకే కేటాయించాలి. 2023 మార్చి ఆఖరు వరకు పసుపు రైతుల బకాయిలన్నిటినీ ఒకేసారి రద్దుచేయాలి. ఇతర పంటల రైతులను కూడా దృష్టిలో వుంచుకొని ఎరువులు, పురుగు మందులపై జిఎస్‌టి రద్దు చేయాలి.

పసుపు రైతులు ఇతర పంటలు కూడా వేస్తుంటారు. పసుపు, ఇతర పంటలు గిట్టుబాటు ధరలకోసం రైతులందరూ ఏకం కావాలి.

(వ్యాసకర్త రైతు సంఘం గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు)

★

గుజరాత్ హైకోర్టుకు రాహుల్ గాంధీ

గాంధీనగర్ : మోడీ ఇంటిపేరుకు సంబంధించిన కేసులో తనకు విధించిన శిక్షపై స్టే విధించాలని కోరుతూ గుజరాత్ హైకోర్టును కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆశ్రయించారు. స్టే విధించాలన్న రాహుల్ అభ్యర్థనను సూరత్‌లోని ఒక కోర్టు ఈ నెల 21న తిరస్కరించిన నేపథ్యంలో హైకోర్టును రాహుల్ ఆశ్రయించారు. 'మోడీ ఇంటిపేరు' కేసులో మార్చి 23న రాహుల్‌ను దోషిగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్షను ట్రయల్ కోర్టు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పీల్ చేయడానికి వీలుగా 30 రోజుల గడువు కూడా ఇచ్చింది. ఈ తరువాత సూరత్‌లో కోర్టును రాహుల్ ఆశ్రయించారు. ట్రయల్ కోర్టు తీర్పుపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో హైకోర్టును రాహుల్ ఆశ్రయించారు.

'సుప్రీం' చెప్పినా మా పేర్లు రాయడం సిగ్గుచేటు

- ఆదినారాయణ రెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో భాగంగా తన పేరు, చంద్రబాబు, సునీత పేర్లు సాక్షిలో రాశారని, ఇది సిగ్గు చేటని మాజీ మంత్రి, బిజెపి నేత ఆదినారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తర్వాత కూడా సాక్షి పేపర్‌లో అలానే రాస్తున్నారని ఆగ్రహించారు. కోర్టులో జడ్జి చాలా స్పష్టంగా చెప్పారని, పూర్తి స్థాయిలో రిపోర్టు ఉంది కాబట్టి సుప్రీం కోర్టు కేసు డిస్మిస్ చేసిందని అన్నారు. జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు సిబిఐ విచారణ కావాలని కోరారని, అధికారంలోకి వచ్చిన తర్వాత సిబిఐ వద్దంటున్నారని విమర్శించారు.

సిసోడియాపై సప్లిమెంటరీ ఛార్జిషీట్

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, మరో ముగ్గురిపై సప్లిమెంటరీ ఛార్జిషీట్‌ను మంగళవారం సిబిఐ నమోదు చేసింది. ఈ ఛార్జిషీట్‌పై మే 12న సిబిఐ కోర్టు వాదనలు విననుంది. సిసోడియాతోపాటు, వ్యాపారవేత్త అమన్‌దీప్ సింగ్ ధాల్, చార్టెర్డ్ అకౌంటెంట్ బుచ్చిబాబు, అర్జున్ పాండేపై ఈ ఛార్జిషీట్ నమోదయింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రిఫరెన్స్ ప్రకారం గత ఏడాది ఆగస్టు 17న సిసోడియా, మరో 14 మందిపై సిబిఐ ఈ కేసు నమోదు చేసింది. ఈ కేసులో సిసోడియాను సిబిఐ ఈ ఏడాది ఫిబ్రవరి 26న అరెస్టు చేయగా, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మార్చి 9న ఇడి అరెస్టు చేసింది. ఈ కేసులో ఈ నెల 16న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని కూడా సిబిఐ నమోదు చేసింది.

బిజెపి రెండు నాల్కల ధోరణి

అధికారమిస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం: తెలంగాణ ఎన్నికల సభలో అమిత్ షా

రిజర్వేషన్ల రద్దు ఉత్తర్వు అమలు చేయబోం: సుప్రీంకు తాజాగా హామీ ఇచ్చిన కర్ణాటక సర్కార్



న్యూఢిల్లీ : ముస్లిం రిజర్వేషన్లపై బిజెపి రెండు నాల్కల ధోరణి మరోసారి బయటపడింది. తమకు అధికారమిస్తే తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ఓ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా చెప్పిన రెండు రోజులకే కర్ణాటక ప్రభుత్వం దీనికి భిన్నమైన వైఖరిని ప్రకటించింది. ముస్లింలకు ఒబిసి రిజర్వేషన్ల రద్దుపై సుప్రీం సీరియస్ అవడంతో అబ్బెబ్బే ఆ ఉత్తర్వును తాము అమలు చేయబోవడం లేదని కర్ణాటక ప్రభుత్వం మంగళవారం సుప్రీం ధర్మాసనానికి హామీ ఇచ్చింది. ఆదివారం తెలంగాణాలో ఓ ఎన్నికల ర్యాలీనుద్దేశించి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, బిజెపి అధికారంలోకి వస్తే, ముస్లింలకు కోటాను రద్దు చేస్తామని హూంకరించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉపాధి, విద్యా సంస్థల్లో ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) కేటగిరీ కింద ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం కోటాను రద్దు చేస్తూ మార్చి 27న కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. అయితే, కోర్టు ఈ విషయాన్ని పరిష్కరించే వరకు రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత ఆదేశాలను అమలు చేయబోదని మంగళవారం సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మరోసారి కోర్టుకు హామీ ఇచ్చారు. "సొలిసిటర్ జనరల్ హామీ మేరకు ఏ నియామకం జరగదు, ఏ వివాదం పట్ల పక్షపాతం వుండబోదు." అని బెంచ్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏప్రిల్ 18న జరిగిన విచారణ సందర్భంగా కూడా మెహతా కోర్టుకు ఇదే రకమైన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అఫిడవిట్ దాఖలు చేయడానికి మరింత సమయం కావాలని కోరారు. అంతకుముందు 13న జరిగిన విచారణ సందర్భంగా కోర్టు, ఈ చర్యను ప్రాథమికంగా, "తప్పుడు అంచనాల ప్రాతిపదికన ఇచ్చినదని, పైగా కమిషన్ మధ్యంతర నివేదికపై ఆధారపడినందున విఫలమైందని" వ్యాఖ్యానించింది.

1921 నుండి కర్ణాటకలో ముస్లింలను వెనుకబడిన వారుగా పరిగణిస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. వారి సామాజిక, ఆర్థిక హెూదా, స్థితిగతుల్లో ఎలాంటి పురోగతి లేనందున వారిని భిన్నంగా చూస్తున్నారనడానికి ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని అన్నారు. ముస్లింలను ఒబిసి కేటగిరీ నుండి ఆర్థికంగా వెనుకడిన వర్గాల (ఇడబ్ల్యుఎస్) కేటగిరీకి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ చర్యనే పిటిషనర్లు సవాలు చేస్తున్నారు. 10శాతం కోటా వున్న ఇడబ్ల్యుఎస్ కోటా ఎగువ వర్ణాల వారికి రిజర్వ్ చేయబడింది. కాగా ఈ అంశంపై మే 9న తిరిగి విచారణ జరగనుంది.

ముస్లింలకు రిజర్వేషన్ రద్దు చేసే ఆదేశాలను తుది తీర్పు వచ్చేవరకు అమలు చేసేది లేదంటూ గత మూడు విచారణల్లోనూ కర్ణాటక ప్రభుత్వం కోర్టుకు తెలియచేస్తూనే వుంది. కాగా ఇటువంటి కోటాను కేంద్ర హెూం మంత్రి రాజ్యాంగ విరుద్ధమైనదిగా అభివర్ణించారు. ఈ రిజర్వేషన్ ఇస్తున్నందుకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాకుండా బిజెపిఅధికారంలోకి వస్తే రద్దు చేస్తామని ప్రకటన చేశారు.

బిజెపి రూ.1.5 లక్ష కోట్లు లూటీ

మైసూర్ ప్రచార సభలో ప్రియాంక ఆరోపణ

మైసూర్: కర్ణాటక నుంచి బిజెపి ప్రభుత్వం రూ. 1.5 లక్షల కోట్లు లూటీ చేసిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంగ గాంధీ వాద్రా ఆరోపించారు. మే 10న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మైసూర్ జిల్లాలో టి.నర్సీపురంలో కాంగ్రెస్ నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రియాంక మాట్లాడుతూ కాంట్రాక్టర్ల నుంచి 40 శాతం కమిషన్‌ను డిమాండ్ చేస్తూ రాష్ట్రాన్ని సిగ్గు లేకుండా బిజెపి ప్రభుత్వం లూటీ చేస్తుందని విమర్శించారు. రూ. 1.5 లక్షల కోట్లుతో ఏమీ చెయవచ్చో మీకు తెలుసా అంటూ సభికులను ప్రశ్నిస్తూ..'100 ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్సెస్) ఆసుపత్రులు, 2,250 కిలోమీటర్లు పొడవు ఉన్న ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించవచ్చు' అని ప్రియాంక సమాధానం ఇచ్చారు. అలాగే రూ. 1.5 లక్షల కోట్లతో 30 వేల స్మార్ట్ క్లాస్ రూములు, 750 కిలీమీటర్ల మెట్రో ట్రైన్ లైన్లు లేదా పేదలకు 30 లక్షల ఇళ్లు నిర్మించవచ్చు' అని ప్రియాంక చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే నందిని బ్రాండ్ ఉత్పత్తులను చేసే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్(కెఎంఎఫ్)ను బలోపేతం చేస్తామని ప్రియాంక హామీ ఇచ్చారు.

చట్టానికి చిక్కిన బిజెపి 'విదేశీ' స్నేహితుడు!



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాలో 'బిజెపి విదేశీ స్నేహితుల సంఘం' వ్యవస్థాపక సభ్యుడొకరు తీవ్రమైన నేరాలకు పాల్పడినట్లు అక్కడి కోర్టు నిర్ధారిం చింది. బాలేష్ ధన్‌కర్ అనే ఈ బిజెపి 'స్నేహితుడు' మాదకద్రవ్యాలు, లైంగిక దాడులు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడ్డాడని సిడ్నీలోని జిల్లా కోర్టు ధ్రువీకరించింది. ధన్‌కర్ పైశాచిక అకృత్యాలపై న్యాయస్థానం దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందని ఆస్ట్రేలియా మీడియా వ్యాఖ్యా నించింది. 'సిడ్నీ చరిత్రలో అత్యంత క్రూరుడైన అత్యాచార నిందితులలో ధన్‌కర్ ఒకరు' అని సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ పత్రిక తెలిపింది. ధన్‌కర్‌పై 13 లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. ఆరుసార్లు ఆయన మహిళలకు మత్తు పదార్థాలు ఇచ్చి లైంగిక దాడులు చేశాడు. మహిళల అనుమతి లేకుండా ఆ అఘాయిత్యాలకు సంబంధించి 17 సార్లు వీడియోలు తీశాడు. 2018 జనవరి – అక్టోబర్ నెలల మధ్య మొత్తం 39 నేరాలకు పాల్పడ్డాడు. వీటన్నింటినీ కోర్టు నిర్ధారించింది.

ప్రధాని నరేంద్ర మోడీతో ధన్‌కర్ కలిసి దిగిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. 2014లో సిడ్నీలో జరిగిన మోడీ రిసెప్షన్ కార్యక్రమం ఏర్పాటులో 'బిజెపి స్నేహితుల సంఘం' ప్రముఖ పాత్ర పోషించింది. ధన్‌కర్ అకృత్యాలు వెలుగులోకి రావడంతో, ఈ సంఘం అతను 2018లోనే రాజీనామా చేశాడని చెప్పుకొచ్చింది. సిడ్నీలోని హిల్టన్ హోటల్ బార్‌లో అనువాదకుల కోసం ధన్‌కర్ పత్రికా ప్రకటన ఇచ్చాడు. ఇంటర్వ్యూ కోసం వచ్చిన కొరియా మహిళలకు మత్తుమందు ఇచ్చి వారిపై లైంగిక దాడికి తెగబడ్డాడు. ఈ నేరాలకు అతను చాలా సంవత్సరాలు జైలులో గడపాల్సి రావచ్చునని న్యాయ నిపుణులు తెలిపారు.

సిపిఎం నేత మృదుల్ డే కన్నుమూత

- పొలిట్‌బ్యూరో సంతాపం

న్యూఢిల్లీ : సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు మృదుల్ డే సోమవారం కన్నుమూశారు. ఆయన వయస్సు 76సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన కేన్సర్‌తో పోరాడుతున్నారు. అవిభక్త బెంగాల్‌లో చట్టగ్రామ్‌లో జన్మించిన మృదుల్ డే కాలేజీ విద్యార్థిగా వున్నపుడే క్రియాశీలంగా విద్యార్థి ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత పార్టీలో చేరారు. 1960, 1970 ప్రారంభ సమయంలో పోలీసుల అత్యాచారాలకు వ్యతిరేకంగా ఆయన సాహసోపేత పోరాటం చేశారు. రెండుసార్లు జైలుకు వెళ్లివచ్చారు. కొంతకాలం పాటు డార్జిలింగ్ జిల్లా నుండి ఆయనను బహిష్కరించారు కూడా. అనంతరం మృదుల్ కోల్‌కతాకు తరలివెళ్లారు. అక్కడ పార్టీ హెూల్‌టైమర్‌గా పనిచేశారు. పార్టీ దినపత్రిక గణశక్తిలో చేరారు. సాయంకాలం దినపత్రికగా వున్న గణశక్తిని దినపత్రికగా మార్చడంలో కీలక పాత్ర పోషించారు. సవివరమైన కథనంతో నైపుణ్యం కలిగిన విలేకరిగా ఆయన దీర్ఘకాలం పాటు గణశక్తికి చీఫ్ రిపోర్టర్‌గా చేశారు. 1985లో పార్టీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. 2001లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడయ్యారు. 2008లో కోయంబత్తూరు మహాసభల్లో పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. ఆ పదవిలో 2022 వరకు కొనసాగారు. పుస్తక పఠనం పట్ల విపరీతమైన ఆసక్తి కలిగిన మృదుల్ డే పార్టీ రాజకీయ చైతన్యం కోసం వేసిన అనేక కరపత్రాలను రూపొందించారు. చాలా పుస్తకాలు కూడా రాశారు. ఆయన మృతికి పార్టీ పొలిట్‌బ్యూరో తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది. ఆయన భార్య స్వప్న, ఇతర కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియచేసింది.

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్ బాదల్ ఇక లేరు

సీతారాం ఏచూరి, బాదల్, ములాయం సింగ్ యాదవ్ (ఫైల్)

మొహాలీ : పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్ సీనియర్ నాయకులు ప్రకాశ్ సింగ్ బాదల్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయస్సు 95 ఏళ్లు. కొన్ని రోజులు నుంచి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 8:30 గంటలకు తుది శ్వాస విడిచారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో ఫోర్టిస్ ఆసుపత్రిలో వారం రోజుల క్రితం బాదల్ చేరారు. శుక్రవారం నుంచి ఐసియులో బాదల్‌కు చికిత్స అందించారు. గత ఏడాది జనవరిలో కోవిడ్‌కు గురికావడంతో కొన్ని రోజుల పాటు లూధియానాలోని ఆసుపత్రిలో బాదల్ చికిత్స తీసుకున్నారు. తరువాత జూన్‌లో గ్యాస్ట్రిటిస్, ఆస్తమాకు సంబంధించిన సమస్యలతో ఆసుపత్రిలో చేరారు.

1927లో ప్రకాశ్ సింగ్ బాదల్ జన్మించారు. 20 ఏళ్ల వయసులోనే గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 30 ఏళ్ల వయసులోనే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. 43 ఏళ్లకే ముఖ్యమంత్రి పదవి చేపట్టి, పంజాబ్‌కు పిన్న వయసు ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. మొత్తంగా ఐదు పర్యాయాలు పంజాబ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. చివరిసారిగా 2007 నుంచి 2017 వరకూ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. బాదల్ మృతిపై రాష్ట్రపతి ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాహుల్‌గాంధీ, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ తదితరులు సంతాపం తెలిపారు. బాదల్ మరణం వ్యక్తిగతంగా తనకు తీరని లోటు అని ప్రధాని పేర్కొన్నారు. బాదల్ మృతి పట్ల సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలం

- వందేభారత్, దేశంలోనే తొలి వాటర్ మెట్రోలను ప్రారంభించిన ప్రధాని
- పట్టణ జల రవాణాలోనూ కేరళ దేశానికే ఆదర్శం : విజయన్

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ, చిత్రంలో సిఎం విజయన్ తదితరులు

కోచి వాటర్ మెట్రో పేరుతో నీటిపై నడిచే మెట్రో సర్వీసు

తిరువనంతపురం : కేరళ మొదటి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ప్రారంభించారు. దేశంలోనే తొలి వాటర్ మెట్రో వ్యవస్థ కేరళలో ప్రారంభమైంది. కోచి వాటర్ మెట్రో పేరుతో నీటిపై నడిచే మెట్రో సర్వీసును ప్రధాని జాతికి అంకితం చేశారు. డిజిటల్ సైన్స్ పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ రోజు కేరళకు మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వచ్చింది. కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాట్లోకి వచ్చాయి. కేరళ విద్యావంతుల రాష్ట్రం. ఇక్కడి ప్రజల కృషి, వినయం వారి గుర్తింపులో భాగం. రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని మా ప్రభుత్వం నమ్ముతోంది' అని అన్నారు. తిరువనంతపురం సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో ఉదయం 11.10గంటలకు వందే భారత్ రైలు బయలుదేరింది. సెమీ హై స్పీడ్, పూర్తి ఎయిర్ కండిషన్డ్ సర్వీస్ అయిన ఈ రైలు 11 జిల్లాల గుండా ప్రయాణిస్తుంది. దక్షిణాన తిరువనంతపురం నుండి ఉత్తరాన గల కాసర్‌గోడ్‌ను ఈ రైలు కలుపుతుంది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పచ్చజెండాను ప్రధానికి అందజేయగా, ఆయన దాన్ని ఊపగానే రైలు బయలుదేరింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ఎంపి శశి థరూర్ పాల్గొన్నారు. కోచి నుండి నేరుగా తిరువనంతపురం చేరుకున్న మోడీ అక్కడ నుండి సరాసరి సెంట్రల్ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. స్టేషన్‌కి రాగానే మోడీ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లోకి వెళ్లి అక్కడ గల పాఠశాల విద్యార్థులతో కాసేపు మాట్లాడారు.

దేశాభివృద్ధికి ఊపునిచ్చే ప్రాజెక్టులను పూర్తి చేశాం : విజయన్

దేశాభివృద్ధికి ఊతమిచ్చే అనేక ప్రాజెక్టులకు నాంది పలుకుతున్నామని, కేరళకు ఇది చాలా సంతోషకరమైన రోజు అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. కోచి వాటర్ మెట్రో పేరుతో నీటిపై నడిచే మెట్రో సర్వీసును అందించడం ద్వారా ఆదర్శప్రాయమైన ప్రాజెక్టును జాతికి అందిస్తున్నామని అన్నారు. వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా వ్యవస్థ ఏ ఆధునిక సమాజానికైనా ఎంతో అవసరమన్నారు. దేశంలోనే తొలి వాటర్ మెట్రో వ్యవస్థ ఇదని చెప్పారు. ఆసియాలోనే ఇంతటి పరిమాణంలో ఉన్న మొదటి ఇంటిగ్రేటెడ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్.. కేరళ ప్రభుత్వ పెట్టుబడి, జర్మన్ ఫండింగ్ ఏజెన్సీ కెఎఫ్‌డబ్ల్యు రుణంతో సహా రూ.1,136.83 కోట్లతో కొచ్చి వాటర్ మెట్రోను రూపొందించారు. దీని ద్వారా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వినూత్న ప్రజా రవాణా వ్యవస్థ సామాన్యులకు తక్కువ ధరకే అందుబాటులోకి రానుంది. రవాణా, పర్యాటక రంగాలకు ఊతమిచ్చేలా ఈ ప్రాజెక్ట్ కొచ్చి నగరంలోని రోడ్లపై రద్దీని, కాలుష్యాన్ని తగ్గిస్తుంది. కేరళ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పర్యావరణ అనుకూల జల రవాణా వ్యవస్థను దేశంలోని కనీసం 40 ఇతర నగరాల్లో ఉపయోగించవచ్చని భావిస్తున్నారు. ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమ రంగాల్లో యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిన కేరళ.. పట్టణ జల రవాణాలోనూ దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని ముఖ్యమంత్రి తెలిపారు. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం కేరళను నాలెడ్జ్ ఎకానమీ, ఇన్నోవేషన్ సొసైటీగా మార్చే ప్రయత్నాలతో ముందుకు సాగుతోందన్నారు.

సూడాన్ నుంచి బయలుదేరిన 278 మంది భారతీయులు

న్యూఢిల్లీ : సూడాన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడం మంగళవారం ప్రారంభమైంది. మొదటి బ్యాచ్‌లో 278మందిని 'ఆపరేషన్ కావేరీ' కింద భారత్‌కు తీసుకువస్తున్నారు. వీరిని తీసుకుని ఐఎన్ఎస్ సుమేధ సౌదీ అరేబియాలోని జెడ్డాకు బయలుదేరిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. సూడాన్‌లో ఆపరేషన్ కావేరిని భారత్ ప్రారంభించింది. దాదాపు 500మంది భారతీయులు ఇప్పటికే సూడాన్ ఓడరేవు చేరుకుని తరలింపు కోసం ఎదురుచూస్తున్నారని విదేశాంగమంత్రి జై శంకర్ తెలిపారు. సూడాన్‌లో చిక్కుకుపోయిన దాదాపు 3వేల మంది భారతీయులను వెనక్కి తీసుకువస్తామని సోమవారమే విదేశాంగ శాఖ ప్రకటించింది. సూడాన్‌లోని మన సోదర సోదరీమణులకు అవసరమైన అన్ని రకాల సాయాన్ని అందిస్తామని మంత్రి ట్వీట్ చేశారు. ఇప్పటికే వీరి కొరకు భారత్ రెండు విమానాలను జెడ్డాలో సిద్ధంగా వుంచింది. మరో భారతీయ నౌక కూడా సూడాన్ ఓడరేవుకు చేరుకుంటోంది. సూడాన్‌లో చిక్కుకుపోయిన వారికి అవసరమైన సరుకులు, ఇతర సామాగ్రితో అదనపు అధికారులు ఆ నౌకలో వున్నారు. ఈ తరలింపు కార్యక్రమాలను విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి మురళీధరన్ పర్యవేక్షిస్తారని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. జెడ్డాలో వున్న మురళీధరన్ ఈ వ్యవహారాలను సమన్వయం చేయడానికి మంగళవారం కంట్రోల్ రూమ్‌ని సందర్శించారు.

క్యూబన్లపై కత్తిగట్టారు

- అమెరికా ఆర్థిక దిగ్బంధనంపై క్యూబన్ జర్నలిస్ట్ ఫెర్నాండెజ్

వాషింగ్టన్ : ఆంక్షలు లేని దేశంగా క్యూబాను ఊహించుకోవడం నిజంగా చాలా కష్టమని ప్రముఖ క్యూబన్ జర్నలిస్ట్, చలన చిత్ర నిర్మాత లిజ్ ఒలీవియా ఫెర్నాండెజ్ వ్యాఖ్యానించారు. క్యూబాపై దశాబ్దాలుగా అమలవుతున్న అమెరికా ఆర్థిక దిగ్బంధనం, ఇటీవలి నిషేధాలు ఇవన్నీ కలిసి క్యూబన్లను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో వరుసగా వచ్చే ప్రభుత్వాలు, పార్లమెంటులు క్యూబాపై 1959 నుంచి ఆంక్షలు కొనసాగిస్తూనే వస్తున్నాయి. ఈ ఆంక్షలతో క్యూబన్ల జీవితాలు మరింత కష్టతరంగా మారాయి. వారు ప్రజల గురించి మాట్లాడుతుంటారు, కానీ వారి సమస్యలను పట్టించుకోరని అమెరికన్ ప్రభుత్వాధినేతలపై ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు. వాషింగ్టన్‌లో పర్యటించిన ఫెర్నాండెజ్ అక్కడి సామాజిక కార్యకర్తలతో, క్యూబన్ ఎంబసీకి చెందిన ఉన్నతాధికారులతో సోమవారం మాట్లాడారు. ఆంక్షలను ఎత్తివేసి, సాధారణ దౌత్య సంబంధాలను పునరుద్ధరించాలని, అలాగే తీవ్రవాదానికి ప్రోత్సాహమిస్తున్న దేశాల జాబితా నుంచి క్యూబాను తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. తన తాజా డాక్యుమెంటరీ ప్రమోషన్‌లో భాగంగా ఆమె అమెరికన్ తూర్పు తీరంలోని ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఆంక్షలు క్యూబన్ల జీవితాలను ఎంతగా దెబ్బతీస్తున్నాయో అమెరికన్లకు తెలియదని ఆమె అన్నారు.

రెజ్లర్ల ఆందోళనకు వెల్లువెత్తిన మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

పత్రాలను తమకు చూపించాలని అడిగారు.

కపిల్ సిబల్ తన వాదనలు కొనసాగిస్తూ బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపుల, నేరపరమైన బెదిరింపుల ఆరోపణలు ఉన్నాయని, దయచేసి మైనర్ వేసిన చివరి ఫిర్యాదును చూడాలని కోరారు. 2012 నుంచి 2022 వరకు దేశంలోను, వెలుపలా ఎప్పుడెప్పుడు ఎలా లైంగిక వేధింపులు, బెదిరింపులకు అతను పాల్పడిందీ నిరూపించే ఆధారాలు, వీడియో రికార్డింగ్‌లు తమ వద్ద ఉన్నాయని ఫిర్యాదుదారులు తెలిపారు. ఆర్థిక పరమైన అక్రమాలకు కూడా పాల్పడ్డాడని వారు చెప్పారు. బాధితులైన ఏడుగురు మహిళా రెజ్లర్లు వేధింపులకు గురైనప్పుడు వారిలో ఒకరి వయస్సు 16 ఏళ్లు. ఆమె బంగారు పతకాన్ని గెలుచుకుంది' అని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు. బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా గత జనవరిలో జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు ఆందోళన నిర్వహించారు. దీనిపై కమిటీ వేశారు. కానీ, ఆ కమిటీ నివేదికను ఇంతవరకు బయటపెట్టకపోవడం, బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా జాప్యం చేస్తుండడంతో బాధితులు మళ్లీ రోడ్డెక్కారు. న్యాయం కోసం సుప్రీం తలుపు తట్టారు. దీనిపై శుక్రవారం (ఏప్రిల్ 28) విచారణ చేపడతామని సుప్రీం ధర్మాసనం తెలిపింది. అంతేగాక, ఈ కేసులో ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచేందుకు జ్యుడిషియల్ రికార్డుల నుంచి ఆ ఏడుగురు రెజ్లర్ల పేర్లను తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశం తరపున ప్రాతినిధ్యం వహించిన రెజ్లర్లు, వారిపై లైంగిక వేధింపులు జరిగినట్టు పిటిషన్‌లో తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని తెలిపింది. ఈ అంశాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని పేర్కొంది.

మూడో రోజుకు చేరుకున్న రెజ్లర్ల ఆందోళన

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రెజ్లర్లు జంతర్ మంతర్‌లో చేపట్టిన ఆందోళన మంగళవారం మూడో రోజూ కొనసాగింది. వినేష్ ఫోగట్, రవి దహియా, సాక్షి మాలిక్, బజరంగ్ పునియా తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శివ శర్మతో పాటు ప్రతినిధులు ఆందోళన వద్దకు చేరుకొని నిరసన తెలిపిన క్రీడాకారులతో చర్చించారు. 'నేను రెజ్లర్లను కలవడానికి, వారి మాటలు వినడానికి వచ్చాను. డిమాండ్‌పై నేను ఏమీ చెప్పలేను' అని ఎస్ఏఐ అధికారి విలేకరులతో అన్నారు. సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ (ఎస్ఎస్సిబీ) దాని అథ్లెట్లు, కోచ్‌లందరినీ రెజ్లర్ల నిరసనలో భాగస్వామ్యం కాకుండా నిషేధించింది.

రెజ్లర్లకు సంపూర్ణ మద్దతు : బృందాకరత్

ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అన్నారు. బృందా కరత్, ఐద్వా నేతలు జగ్మతి సంఘ్వాన్, ఆశా శర్మ, మైమూనా మొల్లా, సిపిఐ(ఎం) ఢిల్లీ నేత రాజీవ్ కున్వర్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బృందాకరత్ మాట్లాడుతూ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం చేస్తున్నదనీ, అన్ని స్థాయిల్లో జరిగే వేధింపులపై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. వేధింపులకు పాల్పడిన వారిని బీజేపీ కాపాడుతుందని విమర్శించారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఈ మల్లయోధులకు ఏఐకెఎస్, సిఐటియు, ఎఐఎడబ్ల్యుయూ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తన పూర్తి మద్దతును తెలియజేశాయి. హన్నన్ మొల్లా, కృష్ణ ప్రసాద్ (ఏఐకెఎస్), ఎఆర్ సింధు (సిఐటియు), విక్రమ్ సింగ్ (ఎఐఎడబ్ల్యుయూ) మయూఖ్ బిస్వాస్ (ఎస్ఎఫ్ఐ), హిమగ్నరాజ్ భట్టాచార్య, ఎంపీ ఏఏ రహీమ్ (డివైఎఫ్ఐ) తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

మల్లయోధుల పోరాటానికి మద్దతుగా, ఈ నెల 27న దేశవ్యాప్త నిరసనకు ఎఐకెఎస్, సిఐటీయు, ఎఐఎడబ్ల్యుయూ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఐదు సంఘాలు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి. అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తెచ్చిపెడుతున్న ఒలింపిక్ పతక విజేతలతో పాటు అగ్రశ్రేణి క్రీడాకారులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగాల్సి రావడం దురదృష్టకరమని పేర్కొన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు "బేటీ బచావో బేటీ పడావో" అంటూ ఆర్భాటంగా నినాదాలిస్తుంది, మరోవైపు ఈ దారుణమైన నేరంలో నిందితుడైన బిజెపి ఎంపీని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించాయి. బ్రిజ్ భూషణ్ సింగ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

ఉరుగ్వేలో ఆందోళన చేస్తున్న కార్మికులు, పెన్షనర్లు

పెన్షన్ సంస్కరణలను నిరసిస్తూ ఉరుగ్వేలో సార్వత్రిక సమ్మె

మాంటెవీడియో : కార్మికుల, పెన్షనర్ల హక్కులను హరించే విధంగా ప్రభుత్వం తీసుకొస్తున్న పెన్షన్ సంస్కరణలకు వ్యతిరేకంగా మంగళవారం ఉరుగ్వేలో 24గంటల సార్వత్రిక సమ్మె జరిగింది. ఈ సంస్కరణల ప్రణాళికను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సమ్మెకు ఇంటర్ సిండికల్ వర్కర్స్ ప్లీనరీ, నేషనల్ వర్కర్స్ కన్వెన్షన్ (పిఐటి–సిఎన్‌టి) సోమవారం పిలుపునిచ్చాయి. సమ్మెలో భాగంగా పార్లమెంట్ ఎదురుగా ర్యాలీ నిర్వహించినట్లు పిఐటి–సిఎన్‌టి తన అధికార ట్విట్టర్ ఖాతా నుంచి ప్రకటించింది. ఈ వారం పార్లమెంట్‌లో ఈ సంస్కరణల ప్రణాళికపై చర్చ జరగనుంది. ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న ఈ సంస్కరణల వల్ల కార్మికుల, పెన్షనర్ల హక్కులు కోతకు గురవుతున్నాయని పిఐటి–సిఎన్‌టి అధ్యక్షుడు మార్సెలో అబ్దాలా విమర్శించారు. ప్రజా మద్దతు లేకుండా ఈ సంస్కరణలు తీసుకువస్తున్నందున, ఓటింగ్‌కు గైర్హాజరవ్వాలని నేతలను కోరారు. పదవీ విరమణ వయసును 60నుండి 65కి పెంచాలని తొలుత ప్రతిపాదించారు, కానీ చర్చల అనంతరం సవరించిన బిల్లు ప్రకారం పదవీ విరమణ వయస్సును 63కి నిర్ధారించారు.

చిన్నారి

మీ కోసం

సగ్గుబియ్యం వడియాలు పెట్టుకునేటప్పుడు ... ఉడికిన సగ్గుబియ్యంలో కొంచెం మజ్జిగ కలిపితే వడియాలు తెల్లగా వస్తాయి.

జీవనసౌరభం

అనుభవం నేర్పిన పాఠాలకు విలువ ఎక్కువ. ఆచరిస్తూ చెప్పే మాటలకు ఆదరణ ఎక్కువ. ఇష్టంతో చేసే పనులకు విజయాలు ఎక్కువ.

నెమలి కష్టం- కాకి సాయం

బృందావనం అనే వనంలో అనేక రకాల పక్షులు, జంతువులు ఉన్నాయి. పక్షుల్లో నెమలి చాలా అందమైంది. నెమలి పురివిప్పి నాట్యం చేస్తుంటే మిగతా జీవులు చూసి ఆనందించేవి. అక్కడే ఓ చెట్టు మీద ఒక కాకి గూడు కట్టుకొని పిల్లలను పెట్టింది. ఆ కాకులన్నీ 'కావ్ కావ్..' అని గోలగోలగా అరిచేవి. నెమలి ఆ చెట్టు దగ్గరే ఉండేది. ఆ కాకుల గోలకి నెమలి చిరాకు పడుతూ 'ఏమిటి మీ కాకి గోల ... మీ గోల వల్ల నాకు నిద్ర రావడం లేదు. మీ రంగులాగే స్వరాలూ ఉన్నాయి' అని రోజూ తిట్టేది. అది విన్న కాకి, 'ఈ నెమలికి అందంగా ఉందని అహంకారం. మేము నల్లగా ఉన్నామని హీనంగా చూస్తుంది' అని బాధపడేది. కొంతకాలం గడిచింది.

బృందావనం దగ్గర్లో ఒక చిన్న పల్లెటూరు ఉంది. ఆ ఊరిలో రాజన్న అనే రైతుకి రాము అనే కుమారుడు ఉన్నాడు. అతనికి కొడుకు అంటే ప్రాణం. రాముకి పుట్టిన రోజు కానుకగా నెమలిని తీసుకురావాలనుకున్నాడు. నెమలి కోసం రాజన్న అడవంతా తిరిగాడు. ఓ చెట్టు కింద నెమలి నిద్రపోతుంది. రాజన్న ఆ నెమలి కాళ్లను తాడుతో కట్టాడు. దీన్ని చెట్టు మీద కాకి చూసి అరవకుండా ఉంది.

ఈ లోగా రాజన్నకి దాహం వేసింది. పక్కనే ఉన్న చెరువులో నీళ్లు తాగడానికి వెళ్ళాడు. ఆ నెమలి లేచి చూసేసరికి కాళ్లు కట్టేసి ఉన్నాయి. తనకు ఆపద వచ్చిందని భయపడింది. కాకిని చూసి 'కాకి నువ్వు అరిచి ఉంటే బాగుండు కదా! నేను ప్రమాదం నుంచి తప్పించుకునే దాన్ని' అని అన్నది. అప్పుడు కాకి 'మా స్వరాలు నీకు నచ్చవు కదా! అందుకే అరవలేదు' అంది. దాంతో నెమలి తన అహంకారమే తనకు కష్టాలు తెచ్చిపెట్టిందని బాధపడసాగింది. కాకి నెమలి బాధ చూడలేక కాళ్లకు ఉన్న కట్లు తీసి విడిపించింది. దాంతో కాకికి కృతజ్ఞతలు చెప్పి అక్కడ నుంచి పారిపోయింది. ఆ రోజు నుంచీ నెమలి అహంకారం వీడి అన్ని పక్షులతో కలిసిమెలిసి ఉండ సాగింది.

– బల్ల రాజేశ్వరి
పలాస, శ్రీకాకుళం జిల్లా.



బొమ్మ గీయండి!

చిన్నారులూ , ఈ రోజు కంగారు బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెల ఆధారంగా బొమ్మ గీయండి.

నేను గీసిన బొమ్మ

యార్లగడ్డ మౌర్య నాగతేజ,
5వ తరగతి,
పోలీస్ పబ్లిక్ స్కూలు,
బెంగళూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వాళ్లే కార్మికులు .. వాళ్లే యజమానులు ...

వారంతా సాధారణ గృహిణులు. ఒకప్పుడు వంటగదికే పరిమితమయ్యారు. ఇప్పుడు.. ఓ అవకాశం వారి జీవితాల్లో ఊహించని మార్పు తీసుకొచ్చింది. సబ్బులు, పప్పుదినుసుల ప్యాకేజింగ్ వంటి చిన్నచిన్న పనులతో ప్రారంభించిన కుటీరపరిశ్రమ ద్వారా ఇప్పుడు జపాన్ వంటి దేశాలకు వంటనూనె ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నారు. సొంత ఊళ్లో సొంత కంపెనీలో అందరూ ఉద్యోగులు, యజమానుల్లాగా పనిచేసుకుంటున్న ఆ మహిళలు తెలంగాణాలోని సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం గంగులూరు గ్రామ నివాసితులు.

ఐకమత్యం, ఆర్థికతోడ్పాటు, సాంకేతికతను తమ అభివృద్ధికి బాటలుగా చేసుకున్న ఈ మహిళలు 'సర్వోదయ మంజీర ఎంటర్‌ప్రెన్యూర్స్ కాటేజ్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో ఓ కుటీరపరిశ్రమ ఏర్పాటు చేసుకున్నారు. వంటనూనెలు, సబ్బులు, పప్పు దినుసుల ప్రాసెసింగ్ చేస్తూ ఆ ఉత్పత్తులను చుట్టుపక్కల గ్రామాల్లో, సూపర్ మార్కెట్లకు విక్రయించేవారు. హానికర రసాయనాలు వినియోగించకుండా వీరు తయారుచేసిన 15 రకాల సబ్బులకు మార్కెట్లో మంచి గిరాకీ వుంది.

ఇలా ప్రారంభమైంది..

గంగులూరు గ్రామం, పొరుగున ఉన్న గ్రామాలకు చెందిన వందమందికి పైగా గ్రామీణ మహిళలు, 50 మందికి పైగా పట్టణ మహిళలు సమీకరించుకున్న రూ.2 కోట్లతో గతేడాది ఫిబ్రవరిలో పరిశ్రమ ప్రారంభించారు. గ్రామీణ మహిళలు ఉత్పత్తుల తయారీలో.. పట్టణ మహిళలు మార్కెటింగ్‌లో నైపుణ్యాలను ప్రదర్శించారు. కోల్డ్ ప్రెస్డ్ ఎడిబుల్ ఆయిల్స్, పాలిష్ చేయని పప్పులు, ప్రాసెస్ చేసిన మిల్లెట్లు, సుగంధ ద్రవ్యాలు, ఊరగాయలు, చేతితో తయారుచేసిన సబ్బులు, డిటర్జెంట్లు వంటి ఉత్పత్తులను స్థానికంగా విక్రయించేవారు. అయితే ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఇచ్చిన ప్రోత్సాహం ఈ మహిళలను మరోమెట్టు ఎక్కేలా చేసింది.

నాయక్ సహకారం ఇలా ...

సుధాకర్ రాకతో ఆయన సహోద్యోగులు, డాక్టర్లు, ఐఐటి హైద్రాబాద్ సుజుకి ఇన్నోవేషన్ సెంటర్ ఈ పరిశ్రమ ఎదుగుదలలో కీలకభూమిక పోషిస్తున్నారు. మహబూబ్‌నగర్, సంగారెడ్డి జిల్లాలను దత్తత తీసుకున్న ఈ సంస్థలు, వ్యక్తులు గ్రామాభివృద్ధి కోసం మొదట పరిసరాల పరిశుభ్రత, వైద్యం, విద్య వంటి కార్యక్రమాలు చేపట్టారు. "శ్రమదానం' పేరుతో గ్రామస్తులందరినీ ఏకం చేసి సుమారు వంద రోజుల కార్యక్రమం చేశాం. హైద్రాబాద్ నుండి గంగులూరుకు ఉదయం 5 గంటలకే చేరుకునేవాళ్లం. గ్రామస్తులంతా మాతో కలసివచ్చేవారు. ఆ కార్యక్రమాలు విజయవంత మవ్వడంలో మహిళల తోడ్పాటు ఎంతోవుంది. అందుకే వారి కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలని సంకల్పించుకుని కుటీరపరిశ్రమకు రంగం సిద్ధం చేశాం' అంటున్నారు సుధాకర్.

జపాన్ మార్కెట్లోకి ప్రవేశం ..

సాంకేతికతను అందించిన సుజుకి సంస్థ జపాన్ మార్కెట్‌కు నూనె ఎగుమతి చేయాలన్న ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చింది. అయితే స్థానిక మార్కెట్లో అమ్ముడయ్యే ఉత్పత్తులు విదేశాల్లో మార్కెటింగ్ చేయాలంటే ఎన్నో పరీక్షలు ఉంటాయి. వాటన్నింటినీ ఛాలెంజింగ్‌గా తీసుకున్నారు ఈ మహిళలు. జపాన్ మార్కెట్లో ఉత్పత్తులు అమ్ముడయ్యేందుకు బెంగళూరు నుండి జెఇటిఆర్ఓ సంస్థ సర్వోదయకు వచ్చింది. ల్యాబ్ పరీక్షలు చేశారు. గంగులూరు మహిళలు తయారుచేసిన కోల్డ్ ప్రెస్డ్ నూనె పరీక్షలో విజయవంతమై విదేశాలకు ఎగుమతయ్యేలా అనుమతి పొందింది. ఈ విజయం వారు ఊహించనిది. అయితే అంతకంటే ముందు వారు సాధించిన మరో విజయం గురించి మనం చెప్పుకోవాలి. గంగులూరులో ప్రారంభించిన ఈ కుటీరపరిశ్రమ వల్ల మహిళలు మాత్రమే లబ్ధి పొందడం లేదు. ఎంతోమంది రైతులు, పాల ఉత్పత్తిదారులు, ఇతరత్రా పనుల్లో వందలాది మంది కార్మికులు స్వయం సంవృద్ధి పొందుతున్నారు. వేరుశనగ, పొద్దుతిరుగుడు, ఆవాలు, నల్ల పొద్దుతిరుగుడు, పప్పుధాన్యాలు వంటి ఉత్పత్తులను ప్రభుత్వ నిర్ణయించిన మద్దతుధరకే పరిశ్రమ నిర్వాహకులు కొనుగోలు చేయడం రైతుల్లో ఎంతో సంతృప్తిని నింపుతోంది. పరిశ్రమ వ్యర్థాలను కూడా వృధా చేయకుండా పశువుల దాణాకు వినియోగించడం ఇక్కడ కనపడుతోంది. నాణ్యతకు ఎక్కడా రాజీపడని ఈ ఉత్పత్తులు చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచి ఆదరణ పొందుతున్నాయి.

ఇది మహిళల విజయం ..

బ్యాంకు లోనులు, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన ఆర్థిక సాయంతో మహిళలచే మహిళలతో మహిళలు ఏర్పాటు చేసుకున్న పరిశ్రమ ఇది. వచ్చిన లాభాలను బట్టి జీతాలను తీసుకోవడం వీరంతా ఆనవాయితీగా పెట్టుకున్నారు. ప్రస్తుతానికి ఒక్కో మహిళ రూ.7,500 వేతనం పొందుతున్నారు. ఇది చాలా చిన్న మొత్తమైనా అది వారిలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది. శ్రమ, నైపుణ్యం, సాంకేతికతకు తోడు ఐక్యమత్యంతో సాధించిన ఈ మహిళల విజయం ఎంతోమందికి ఆదర్శం.

బ్యాంకు నుండి రుణం తీసుకుని సంస్థలో పెట్టుబడి పెట్టాను. అయితే నేను యజమానురాలిని కాను. నేను కూడా కార్మికురాలినే. సంస్థలో భాగస్వామిని అయినందుకు చాలా సంతోషపడతాను. జీతం డబ్బులతోనే రుణం తీర్చేశాను. నా కంపెనీలో నేను పనిచేస్తున్నాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను.

– పి.సంతోష, సభ్యురాలు.

సుధాకర్ గారి ప్రోద్బలం ఎప్పటికీ మర్చిపోలేం. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మేము ఇప్పుడు విదేశాలకు ఉత్పత్తులు ఎగుమతులు చేస్తున్నాం. నా భర్త కూడా ఇక్కడే పనిచేస్తున్నారు. మా ఇద్దరి ఆదాయంతో కుటుంబం గడుస్తోంది.

– ఎ.చిట్టెమ్మ, సభ్యురాలు.

ఇప్పటివరకు నెలకు 5 వేల లీటర్ల వంటనూనెను ఉత్పత్తి చేస్తున్నాం. ఇప్పుడు వచ్చిన అనుమతితో మరింత ఉత్పత్తి చేయాలి. అప్పుడు ఈ మహిళలకు మరిన్ని లాభాలు అందుతాయి. భవిష్యత్తులో వరంగల్, వికారాబాద్ జిల్లాల్లో కూడా యూనిట్లు ప్రారంభించాలనుకుంటున్నాం. ఇదంతా నా ఒక్కడి వల్లే కాలేదు. ఈ మహిళల సంకల్పం, సమైక్యతే ఈ విజయానికి కారణం.

– సుధాకర నాయక్, సంస్థ నిర్వాహకులు.

'ఏజెంట్' సెన్సార్ పూర్తి

అక్కినేని అఖిల్ నటిస్తున్న ఏజెంట్ ఈనెల 28న థియేటర్లో విడుదల కానుంది. ట్రైలర్‌తో అభిమానుల అంచనాలు పెరిగాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్‌ను మేకర్స్ చేస్తున్నారు. సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు బోర్డు సభ్యులు 'బుల్లెట్ల వర్షం' అంటూ అనౌన్స్ చేసింది. యు/ఎ సర్టిఫికేట్ ఇచ్చింది. ఈ సినిమా రన్ టైమ్ 2 గంటల 36 నిమిషాలుగా లాక్ చేశారు. స్టార్ హీరోలకి సూపర్ హిట్స్ ఇచ్చిన సురేందర్ రెడ్డి, అఖిల్‌కు ఎలాంటి హిట్ ఇస్తున్నారని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్టైనర్‌ను అనిల్ సుంకర నిర్మిస్తున్నాడు.

ఆగస్టు 15కి 'జైలర్'

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న తాజా చిత్రం జైలర్. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్, టాలీవుడ్ నటుడు సునీల్, తమన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జైలర్‌ను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే శివకార్తికేయన్ నటిస్తోన్న 'మావీరన్' తో బాక్సాఫీస్ వద్ద పోటీ పడనుంది. జైలర్ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు.

'నువ్వే నువ్వే ...'పాట విడుదల

హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్‌తో కలిసి 'రామబాణం' సినిమా చేస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబందం వెల్లడించింది. ఈ క్రమంలో మేకర్స్ వరుస అప్‌డేట్‌లు ప్రకటిస్తూ సినిమాపై ఆసక్తి పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో నువ్వే నువ్వే అంటూ సాగే మెలోడియస్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మిక్కి జె మేయర్ స్వరపరచగా, శ్రీమణి సాహిత్యం అందించారు. పాటను రితేష్ ఆలపించాడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో గోపిచంద్‌కు జోడీగా డింపుల్ హయతి నటిస్తుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

తెరపై కనిపించాలని ఆశపడ్డాను..

'నేను సినీ రంగప్రవేశం చేసినప్పుడు సమాన వేతనం పొందాలని ఎప్పుడూ ఆలోచించలేదు. తెరపై కనిపించాలని ఆశగా ఎదురుచూశాను. వచ్చిన అవకాశాలన్నీ బహుమతులుగా భావిస్తాను. అవకాశాల కోసం నేను ఏ రోజూ పోరాడలేదు. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో యాక్షన్ చిత్రాలు ఎక్కువగా వచ్చేవి. హీరోయిన్స్ తెరపై చాలా తక్కువ సమయం కనిపించేవారు. సినిమాలో చాలా కీలక సన్నివేశాలను హీరోలే చేయాల్సి ఉంటుంది. అందుకే వారికి ఎక్కువ పారితోషికం వస్తుంది. అయితే కంగనా రనౌత్, దీపిక పదుకొణె లాంటి నటీమణులు సినిమా మొత్తాన్ని వారి భుజాలపై మోయగలరు. అలాంటి వారికి సమాన వేతనం ఇవ్వాలి. నేను ఇండస్ట్రీలో దేనినీ నిందించడం లేదు. కానీ, పరిశ్రమలో వారికున్న సమస్యలపై ప్రశ్నిస్తున్న హీరోయిన్లను మాత్రం నిజంగా ప్రశంసించాలి' అని సీనియర్ నటి మధుబాల అంటున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నటీనటుల రెమ్యునరేషన్ గురించి ఆమె పై వ్యాఖ్యలు చేశారు.

కొత్త జానర్‌లో 'మంగళవారం'



అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'మంగళవారం'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా రూపొందుతోంది. స్వాతి గునుపాటి, సురేశ్ వర్మ.ఎం నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. తాజాగా సినిమా నుండి హీరోయిన్ పాత్రను పరిచయం చేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఈ సినిమాలో శైలజ పాత్రలో పాయల్ నటిస్తున్నట్లు తెలుస్తోంది. '90వ దశకంలో గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో తీస్తున్న చిత్రమిది. నేటివిటీతో కూడిన డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్. థియేటర్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ప్రేక్షకులకు గుర్తుండేలా పాయల్ క్యారెక్టరైజేషన్ ఉంటుంది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ సినిమా. సినిమాలో 30 పాత్రలున్నాయి. ప్రతి పాత్రకూ కథలో ప్రాధాన్యం కనిపిస్తుంది' అని అజయ్‌భూపతి చిత్ర విశేషాలు ముచ్చటించారు.

గిల్, మిల్లర్ మెరుపులు

ముంబయి ఇండియన్స్‌పై 55 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్ గెలుపు

అహ్మదాబాద్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-16లో గుజరాత్ టైటాన్స్ హవా కొనసాగుతోంది. ముంబయి ఇండియన్స్‌తో మంగళవారం జరిగిన పోటీలో గుజరాత్ జట్టు 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీస్కోర్ నమోదు చేయగా.. ఛేదనలో ముంబయి జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 9వికెట్ల కోల్పోయి 152పరుగులే చేయగల్గింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్‌కు సీనియర్ ఓపెనర్ వృద్ధిమాన్ సాహా(4) నిరాశపరిచినా.. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(56) అర్ధసెంచరీతో ఆదుకున్నాడు. ఆ తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యా(13), విజయ్ శంకర్(19) నిరాశపరిచినా.. చివర్లో డేవిడ్ మిల్లర్(46), మనోహర్(42) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. మనోహర్ 21 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 42 పరుగులు చేస్తే.. డేవిడ్ మిల్లర్ 22 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 46 పరుగులు రాబట్టాడు. ఇక, రాహుల్ తెవాటియా కేవలం 5బంతుల్లో 3సిక్సర్లు కొట్టి 20 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ముంబయి ఫీల్డింగ్ పేలవంగా సాగింది. పలు క్యాచ్‌లు జారవిడవడం గుజరాత్ టైటాన్స్‌కు కలిసొచ్చింది. పియూష్ చావ్లాకు రెండు, అర్జున్ టెండూల్కర్, బెహ్రెన్‌డార్ఫ్, మెరిడిత్‌కు, కార్తికేయకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో ముంబయి గ్రీన్(33), సూర్యకుమార్(23), వధేరా(40) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ముంబయి జట్టు 15ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి 112పరుగులు చేసి లక్ష్యాన్ని దూరంగా నిలిచింది. నూర్ అహ్మద్‌కు మూడు, రషీద్ ఖాన్, మోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యాకు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ గెలుపుతో గుజరాత్ జట్టు 10పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకింది.

ఐపిఎల్‌లో నేడు..
బెంగళూరు × కోల్‌కతా
(వేదిక: బెంగళూరు; రా.7.30గం॥లకు)

రహానేకు చోటు

డబ్ల్యూటిసి ఫైనల్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: లండన్‌లోని ఓవల్ వేదికగా జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడే జట్టును భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) మంగళవారం ప్రకటించింది. ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో నిలకడగా రాణిస్తోన్న సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానేకు చోటు దక్కింది. ఐపిఎల్‌లో చెన్నై తరపున ఆడుతున్న రహానే 5మ్యాచుల్లో 209పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. దేశవాళీ టోర్నమెంట్ రంజీట్రోఫీలో ముంబయి తరపున 11 ఇన్నింగ్స్‌లో 57.63యావరేజ్‌తో 634పరుగులు చేశాడు. అందులో ఓ డబుల్ సెంచరీ(204) కూడా ఉంది. ఈ ఏడాది దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్ నుంచి రహానే భారతజట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు. భారతజట్టు మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా డబ్ల్యుటిసి ఫైనల్‌కు దూరం కావడంతో 34ఏళ్ల అజింక్యా రహానేకు జట్టులో చోటు దక్కింది. ఈ ఏడాది ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌కు చోటు దక్కని కేఎల్ రాహుల్‌కు బిసిసిఐ ప్రకటించిన 15మంది జట్టులో చోటు లభించింది. ఇక భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఓవల్ వేదికగా జూన్ 7న డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే.

జట్టు: రోహిత్(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, పుజారా, కోహ్లి, రహానే, కేఎల్ రాహుల్, శ్రీకర్ భరత్, అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ షమీ, సిరాజ్, ఉమేశ్ యాదవ్, ఉనద్కత్.

పాకిస్తాన్-న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన ఐదు టి20ల సిరీస్ 2-2తో డ్రా అయ్యింది. సోమవారం రాత్రి జరిగిన ఐదో, చివరి టి20లో పాకిస్తాన్ నిర్దేశించిన 194పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు 19.2 ఓవర్లలో 4వికెట్లు కోల్పోయి ఛేదించింది. చాప్మన్(101నాటౌట్) సెంచరీతో కదం తొక్కాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ ఛాప్మన్‌కు దక్కింది. తొలి రెండు టి20ల్లో పాకిస్తాన్.. మూడు, ఐదో టి20ల్లో న్యూజిలాండ్ గెలుపొందగా.. నాల్గో టి20 వర్షం కారణంగా రద్దయ్యింది. ఇరుజట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్ 27నుంచి ప్రారంభం కానుంది.

26నుంచి మహిళల ఫుట్‌బాల్ లీగ్

అహ్మదాబాద్: ఇండియన్ మహిళల లీగ్(ఐడబ్ల్యుఎల్) సీజన్-2023 ఈనెల 26నుంచి ప్రారంభం కానుంది. అహ్మదాబాద్‌లోని ట్రాన్స్‌స్టేడియా, షాహీబాగ్ పోలీస్ స్టేడియం వేదికల్లో ఈ టోర్నమెంట్ జరగనుంది. ప్రతిరోజు నాలుగు మ్యాచ్‌లు చొప్పున జరగనున్నాయి. ఉదయం రెండు, సాయంత్రం రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈనెల 26 నుంచి మే 13వరకు లీగ్ పోటీలు జరగనున్నాయి. ఐడబ్ల్యుఎల్ టైటిల్‌కై మొత్తం 16జట్లు పోటీపడనున్నాయి.

ఐర్లాండ్ 492ఆలౌట్

స్టెర్లింగ్(103)

గాలే: శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఐర్లాండ్ జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 4వికెట్ల నష్టానికి 319పరుగులతో మంగళవారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఐర్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 492పరుగులకు ఆలౌటైంది. స్టెర్లింగ్(103), క్యాంఫర్(111) సెంచరీలతో కదం తొక్కారు. వికెట్ కీపర్ టక్కర్(80) కూడా బ్యాటింగ్‌లో రాణించడంతో ఐర్లాండ్ జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. జయసూరియకు ఐదు, విశ్వ ఫెర్నాండో, అశిత ఫెర్నాండోకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్లేమీ నష్టపోకుండా 81పరుగులు చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68